vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను
వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే చిన్నబాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 57 శుక్రవారం , మార్చి 27, 2026 , పేజీలు -08 వెల : 2 /-

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

## - ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు

**ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం**

**విద్య,వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం**

**సిఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు**


**అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం**

**అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,మార్చి 26 :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం

మిగతా2లో...




# పద్దులపై చర్చలకు బదులు గొప్పలా?


**మిషన్ భగీరథ పేరుతో డబ్బు దుబారా..**

**దీనిపై ఎక్కడికైనా వెళ్లి పరిశీలిద్దామా..?**

**సభలో బిఆర్ఎస్ సభ్యుల తీరుపై మండిపడ్డ భట్టి**

# కడియం , సంజయ్‌లపై విచారణ

## - విచారణ ఏప్రిల్ 16కు వాయిదా






# నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

## పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాలకు వివరించే ఛాన్స్

**న్యూఢిల్లీ,మార్చి 26 :** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం

మిగతా2లో...

# ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్

**- ఆలస్యం చేస్తే పరిస్థితులు మారిపోతాయి**

**- త్వరగా ఒప్పందానికి రావాలని హెచ్చరిక**








# ఏపీలో ఘోర ప్రమాదం

**మార్కాపురం జిల్లాలో టిప్పర్- ట్రావెల్స్ బస్సు ఢీ**

**బస్సులో చెలరేగిన మంటలు**

**14 మంది సజీవదహనం**

**15 మంది ప్రయాణికులకు గాయాలు..**

**మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి క్షతగాత్రుల తరలింపు - బస్సు హరేకృష్ణ ప్రయివేటు ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తింపు**


**- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం : ఏపీ సీఎం ఆదేశం**

**మార్కాపురం,మార్చి 26:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో గురువారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రయివేట్ ట్రావెల్స్‌కు చెం దిన బస్సు మూలమలుపు తిరుగుతుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొట్టింది. దీంతో బస్సులో క్షణాల్లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 14మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన బస్సు హరేకృష్ణ ప్రయివేటు ట్రావెల్స్ బస్సుగా గుర్తించారు.ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు

మిగతా2లో...

# నేడు శ్రీరామనవమి వేడుక

**● నగరంలో శోభాయాత్రకు భారీగా ఏర్పాట్లు ● యాత్ర మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు**




హైదరాబాద్,మార్చి 26 :శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా హైదరాబాద్ నగరంలో శుక్రవారం ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. సీతారాంబాగ్ దేవాలయం నుంచి కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల వరకు శోభాయాత్ర జరగనుంది.

మిగతా2లో...

# కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ పెరగాలి

**● ఇక్కడ పరిశ్రమలు ఉన్నవారు ఇక్కడే వెచ్చించేలా చూడాలి**

**● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం**



**హైదరాబాద్,మార్చి 26 :** తెలంగాణలో కంపెనీలు,పరిశ్రమలు ఏర్పాటు చేసి సీఎస్ఆర్ ఫండ్స్ వేరే చోట ఖర్చు పెడతానంటే ఎలా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటి వరకు వచ్చిన సీఎస్ ఆర్ ఫండ్స్ మెరుగు గా లేవని అన్నారు. రాష్టానికి మరిన్ని సీఎస్ఆర్ ఫండ్స్ రావాల్సిన అవసరం ఉందన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్

మిగతా2లో...

# ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

**సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు.. అంతా ఒకే గొడుగు కిందకు**

**ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం**

**ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్,మార్చి 26 :** తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ,

మిగతా2లో...



# ఆరోగ్యశ్రీపై అబద్దాలు చెప్పే ప్రయత్నం

**మైక్ కట్ చేయడం ద్వారా నిజాలు దాచారు**

**మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్,మార్చి 26 :** రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేం దుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై

మిగతా2లో...

# లోక్‌భవన్‌లో మహాష్టమి వేడుకలు

**● శక్తి స్వరూపిణి అమ్మవారి పూజ ● పూజలో పాల్గొన్న గవర్నర్ దంపతులు**



**హైదరాబాద్, 26 :** శ్రీరామ నవమిని పురస్కరించుకుని చైత్ర నవరాత్రి మహాష్టమి వేడుకలు దివ్యశక్తి ఆరాధనకు ప్రతీక అని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. గురువారం లోక్ భవన్ అధ్వర్యంలో తెలంగాణలో తొలిసారిగా సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో

మిగతా2లో...

# ఏపీలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించింది. మార్కాపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల నుంచి ఏపీలోని మార్కాపురం జిల్లా పామూరుకు వస్తున్న హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ప్రయివేటు బస్సు రాయవరం సమీపంలోని పలకల క్వారీ వద్ద మలుపు తిరుగుతుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు, టిప్పర్ ఇంజన్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సులో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన 10మంది ప్రయాణికులు వెంటనే బస్సు దిగిపోయారు. మరికొం దరు దిగే ప్రయత్నం చేస్తుండగానే దట్టమైన పొగ అలుముకోవడంతో బస్సులోనే 14 మంది సజీవ దహనమయ్యారు. 15 మందికి గాయాల య్యాయి. ఘటనాస్థలిని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులను మార్కాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు జీజీహెచ్‌కు తీసుకెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి పరామర్శించారు. రిమ్స్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను కలిసి వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.**బస్సు కండీషన్ సరిగాలేకనే..** బస్సు కండీషన్ సరిగా లేకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని ప్రయాణికులు తెలిపారు. ఇదే విషయాన్ని బస్సు డ్రైవర్‌తో మాట్లాడినట్టు చెబుతున్నారు. ప్రమాదానికి ముందు బస్సును యర్రగొండపాలెం వద్ద గంటసేపు నిలిపి మరమ్మతులు చేపట్టారని అన్నారు. ఇదిలా ఉండగా ప్రమాద సమయంలో బస్సు స్టీరింగ్ స్ట్రక్ అయ్యినట్టు బస్సు డ్రైవర్ చెబుతున్నారు. దీనిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.**మృతులకు రూ.5 లక్షల పరిహారం** మార్కాపురం బస్సు ప్రమాద ఘటనపై ఏపీ క్యాబినెట్ భేటీలో చర్చ జరిగింది. మృతులకు ఏపీ మంత్రులు సంతాపం తెలిపి, బాధిత కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడినవారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. అదే విధంగా బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని మంత్రులు, అధికారులకు సూచించారు.**బస్సు ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి ఏపీ అధికారులతో మాట్లాడాలని సీఎస్‌కు ఆదేశం** ఏపీలోని మార్కాపురం బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పలువురు మృతి చెం దడం.. కొందరికి తీవ్ర గాయాలవడంపై ఆయన విచా రం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సాను భూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకో వాలని ఆకాంక్షించారు.బస్సు నిర్మల్ నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న నేపథ్యంలో ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. మృతి చెందిన, గాయపడిన వారి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. ఏపీ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహా యం అందేలా చూడాలని తెలిపారు. సీఎం ఆదేశాలతో ఏపీ సీఎస్‌తో సీఎస్ రామకృష్ణారావు మాట్లాడారు.

# నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్య మంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేం దుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావే శానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభంపై కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు, గ్యాస్‌పై విపరీతంగా వదంతులు వ్యాపిస్తున్నాయి. మధ్యప్రాచ్యం యుద్ధం కొనసాగితే.. ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై మోడీ దిశానిర్దేశర చేయనున్నారు. గత నెల 28 నుంచి పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా లీ ఖమేనీ హతమయ్యాడు. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని ఇంధన, గ్యాస్ క్షేత్రాలపై క్షిపణులతో విరుచుకుపడింది. అంతేకాకుండా హోర్ముజ్ జలసంధిని కూడా మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఇప్పటికే ఆయా దేశాల్లో అత్యవసర పరిస్థితులు అమలు అవుతున్నాయి. అలాగే భారత్‌లో కూడా కరోనా కాలం నాటి లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయంటూ పుకార్లు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# పద్దులపై చర్చలకు బదులు గొప్పలా?

**హైదరాబాద్,మార్చి 26 :**బీఆర్ఎస్ శాసనసభ్యులు పద్దులపై చర్చను పక్కనపెట్టి, గత పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలన గురించి గొప్పలు చెప్పుకోవడమే లక్ష్యంగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చురకలంటించారు.. ప్రజా సమస్యలపై చర్చించాల్సింది పోయి గత ప్రభుత్వం గొప్పలు చేసిందని చెప్పడానికి ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీలో మహిళా శిశు సంక్షేమం పంచాయతీరాజ్ పద్దులపై జరుగుతున్న చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. పెళ్లయి బిడ్డ సంకలోకి వచ్చినా కల్యాణ లక్ష్మి చెక్కు అందలేదు' అని ఎమ్మెల్యే సునీత చేసిన వ్యాఖ్యలు వాస్తవమైతే, ఆ ఆలస్యానికి గల కారణాలను ప్రభుత్వం ఖచ్చితంగా పరిశీలిస్తుందన్నారు. సాధారణంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి జాప్యం జరగడం లేదు. ఒకవేళ ఎక్కడైనా ఆలస్యం జరిగితే అది ఎమ్మెల్యే సంతకం లేకపోవడం వల్లో, దరఖాస్తు చేయడంలో జాప్యం వల్లో లేదా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లో జరిగి ఉండవచ్చు. దీనిపై పూర్తి వివరాలను సభ ముందు ఉంచుతాం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రజలకు నీళ్లు ఇవ్వడం కోసం తెచ్చిందా? లేక పైపుల కంపెనీల ప్రయోజనం కోసం తెచ్చిందా అని అన్నారు. ఈ పథకం కోసం దాదాపు రూ. 40 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి, లక్షా 23 వేల కిలోమీటర్ల మేర పైపులు వేశామని లెక్కలు చెప్పారు. కానీ ఎక్కడో దూరం నుంచి నీళ్లు తెచ్చి, ఫిల్టర్ చేసి పంపిణీ చేసే విధానం క్షేత్రస్థాయిలో ఎక్కడా సక్రమంగా అమలు కాలేదన్నారు. తెలంగాణలోని ఏ జిల్లాలో కూడా మిషన్ భగీరథ సక్రమంగా పనిచేయడం లేదు. ఎక్కడ చూసినా పైపుల లీకేజీలు, పగిలిన పైపులతో నీరు వృథా అవుతోంది కానీ ప్రజలకు మాత్రం అందడం లేదన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల నుంచి ఎర్రుపాలెం వరకు వేసిన పైప్‌లైన్ ద్వారా సరిగ్గా నీరు అందిన పరిస్థితి లేదు. మిషన్ భగీరథ పనితీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమైతే ఒక కమిటీ వేద్దాం. ఊరూరా తిరిగి నీటి పంపిణీ ఎలా జరుగుతుందో, క్షేత్రస్థాయి వాస్తవాలు ఏంటో ప్రత్యక్షంగా పరిశీలిద్దాం అన్నారు. ప్రతిపక్ష నేతలు సభను, ముఖ్యమంత్రిని మరియు మంత్రులను గౌరవించి మాట్లాడాలి. సభా మర్యాదలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించడం అవసరం అని గుర్తు చేశారు.

# ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

(మొదటి పేజీ తరువాయి)

హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రక టించారు. గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందిం చినట్లు వెల్లడించారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్- డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు.తద్వారా రాష్ట్రంలో భూవి వాదాలకు పరిష్కారం లభిస్తుంద న్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ఈ పోర్టల్‌లో ప్రధానంగా సమా చారం సేవలు, సర్వే సేవలు, కరెక్షన్ సేవలు, అప్పీల్ సేవలు, రిజిస్ట్రేషన్ సేవల తోపాటు సిటిజన్ డాష్ బోర్డు సేవలకు సంబంధించి మైల్యాండ్ పోర్ట్‌ఫోలియో, నాలా ఆర్డర్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వివరాలు, ఫీడ్‌బ్యాక్, సం బంధిత అధికా రుల వివరాలు, ఆర్వోఆర్, భూధార్ నెంబర్, దరఖాస్తు వివరాలు, మ్యూటేషన్, ఈసీ, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వేనెంబర్‌కు మ్యాప్, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, పాస్ బుక్ కరెక్షన్, వంటి పూర్తి సమాచారం, సేవలు లభించేలా మూడు విభాగాలను అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్ ను పూర్తి స్దాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర భూసేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి ఆ ప్రక్రియ పూర్తయ్యేవరకు ప్రతి స్టేజ్ లో దాని వివరాలను తెలియజేస్తూ ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఖాతాదారునికి సమాచారం కూడా అందుతుందన్నారు.

# లోక్‌భవన్‌లో మహాష్టమి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)




చైత్ర నవరాత్రి మహాష్టమి ఫలహార వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తన సతీమణి జానకి శు క్లా తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. గత 35 సంవత్సరాలుగా తాను ఈ వేడుకల్లో భాగస్వామ్యం అవుతున్నానని, తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తాను, ఈ పవిత్ర వేడుకను తొలిసారిగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లోనూ ఈ వేడుకలు తెలంగాణాలో కొనసాగాలని గవర్నర్ ఆకాంక్షించారు. అమ్మవారి శక్తి స్వరూపమైన దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, మనలోని అజ్ఞానం, అహంకారం, దుర్గుణాలను తొలగించుకోవాలని సూచించారు. ఫలహార దీక్ష కేవలం ఆహార నియమం మాత్రమే కాకుండా, మనస్సు, శరీరం, ఆత్మలను శుద్ధి చేసే ఆధ్యాత్మిక పవిత్ర సాధనమని గవర్నర్ పేర్కొన్నారు. ఈ ఆచారాలు నియమశీలత, సహనం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా సమాజంలో శాంతి, సోదరభావం పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు. పరస్పర గౌరవం, సహకారం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని సూచించారు. చివరిగా, మహాష్టమి సందర్భంగా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. వేడుకలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు,మాజీ గవర్నర్ దత్తాత్రేయ, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మల్క కొమురయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్,అదనపు డీజీపీ మహేష్ భగవత్,జిల్లా కలెక్టర్ హరి చందన, రాజ్ భవన్ సీనియర్ అధికారులు, ఇతర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్

**వాషింగ్టన్,మార్చి 26 :** ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. ఒప్పందం విషయంలో మరీ ఆలస్యం చేస్తే పరిస్థితులు తీవ్రంగా మారిపోతాయని హెచ్చరించారు. అమెరికాతో ఒప్పందం కోసం ఒకవైపు ప్రయత్నిస్తూనే, బయటకు మరోలా మాట్లాడుతోందని ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ఆలస్యం కాకముందే సీరియస్‌గా వ్యవహరించడం మంచిదని హితవు పలికారు.'ఇరాన్ మిలిటరీ పూర్తిగా నాశనమైంది. తిరిగి పుంజుకునే అవకాశం లేదు. దీంతో వారు ఒక ఒప్పందం కోసం మమ్మల్ని వేడుకుంటున్నారు. మరోవైపు మా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని చెబుతున్నారు. వారు చాలా తప్పు చేస్తున్నారు. మరీ ఆలస్యం కాకముందే వారు ఒక నిర్ణయం తీసుకుంటే మంచిది. ఆలస్యమైతే వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు. పరిస్థితులు తీవ్రంగా ఉంటాయి' అని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ ద్వారా హెచ్చరించారు. అమెరికాతో చర్చల పట్ల ఇరాన్ భిన్నంగా ప్రకటనలు చేస్తోంది. ఘర్షణలు ముగించేందుకు చర్చలు జరిపే ఉద్దేశం ఉద్దేశం తమకు లేదని, అమెరికా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి వ్యాఖ్యానించారు. అమెరికాతో చర్చలు జరుగుతున్న సమయంలో పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులకు పాల్పడుతోంది.

# నేడు శ్రీరామనవమి వేడుక

(మొదటి పేజీ తరువాయి)

ఈ మార్గంలో వాహనాలకు అనుమతి ఉండదు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లోకి మళ్లించనున్నారు. సీతారాంబాగ్, బోయిగూడ కమాన్ నుంచి మల్లేపల్లి ఎక్స్ రోడ్స్ వైపు ట్రాఫిక్ మళ్లించనున్నారు. మంగళ్‌హాట్, గాంధీ విగ్రహం, పురానాపూల్, జుమేరాత్ బజార్ నుంచి వచ్చే వాహనాలను టక్కర్‌వాడీ జంక్షన్ వైపు డైవర్ట్ చేయనున్నారు. ఎంజే బ్రిడ్జ్, బేగంబజార్, అఫ్జల్‌గంజ్, సిటీ కాలేజీ వైపు వెళ్లే వాహనాలను జుమేరాత్ బజార్ మీదుగా మళ్లించనున్నారు. అబిడ్స్ జీపీఓ, సుల్తాన్ బజార్, కోఠి, అబిడ్స్ ప్రధాన రోడ్ల వద్ద ట్రాఫిక్‌ను నిలిపివేయనున్నారు. బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ రద్దీగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేందుకు హైదరాబాద్ పోలీసులు సిద్ధమవుతున్నారు. సీతారాంబాగ్ టెంపుల్ నుంచి సుల్తాన్‌బజార్ వరకు జరిగే ఈ శోభాయాత్ర మార్గంలో వాహనాలకు మళ్లింపులు అమలు చేస్తారు. ప్రత్యేకంగా బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంది. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. శ్రీరామనవమి శోభాయాత్రను అత్యంత వైభవంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సర్వం సిద్ధమయ్యారు. 2010లో ప్రారంభమైన ఈ యాత్ర అతి తక్కువ కాలంలోనే దేశవ్యాప్త గుర్తింపు పొందిందని, సీతారాం బాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే ఈ వేడుకను భక్తులు క్రమశిక్షణతో జరుపుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కోరారు.

# కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ పెరగాలి

(మొదటి పేజీ తరువాయి)

మరిన్ని తెలంగాణలో ఖర్చు పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సీఎస్ ఆర్ ఫండ్స్ ఎక్కువ ఖర్చు చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం తరపున సత్కరించాలన్నారు. సీఎస్ ఆర్ ఫండ్స్ కోసం వెబ్సైట్ ఏర్పాటు చేయాలి..సీఎస్ఆర్ ఫండ్స్ ను పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి..ఇతర రాష్ట్రాల్లో సీఎస్ఆర్ ఫండ్స్ కోసం అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న సంస్థలు కనీసం 50 శాతం సీఎస్ఆర్ ఫండ్స్ కచ్చితం గా ఇక్కడే ఖర్చు పెట్టాలని, సీఎస్ఆర్ ఫండ్స్ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,స్పెషల్ సీఎస్ సబ్యసాచి ఘోష్,సిఎంఓ ముఖ్యకార్యదర్శి శేషా ద్రి,సిఎంఓప్రత్యేక కార్యదర్శి, సిఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్ ,ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుం బానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరి గేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు.

# కడియం , సంజయ్‌లపై విచారణ

**హైదరాబాద్,మార్చి 26 :**పార్టీ మారలేదని పేర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సంజయ్‌ల వ్యవహారంపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు అసెంబ్లీ స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఇటీవల కడియం శ్రీహరి, సంజయ్ పార్టీ మారలేదని అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే.అయితే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి, కెపి వివేకానంద స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. కడియం శ్రీహరి, సంజయ్‌లకు కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటికే ఈ వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశంగా మారగా, కోర్టు విచారణపై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది. తదుపరి విచారణను వచ్చే నెల 16వ తేదీకి వాయిదా వేసింది.

# ఆరోగ్యశ్రీపై అబద్దాలు చెప్పే ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడు తోందన్నారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.32 కోట్లు ఖర్చయ్యేవి. 2023 నాటికి ఇది రూ.68 కోట్లకు చేరుకుంది. కానీ.. ప్రభుత్వం రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతోంది. జనాభా పెరుగుదల, వైద్య ఖర్చుల పెరుగుదల దృష్ట్యా ఈ పెంపు సహజం, ఇందులో కాంగ్రెస్ కొత్తగా సాధించిన ఘనతేమీ లేదు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, పనులు చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ ఆస్పత్రులన్నీ పూర్తై ప్రజలకు మెరుగైన సేవలు అందేవి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చింది' అని అన్నారు.

## ఘనంగా కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం 15వ వర్ధంతి



**చౌటుప్పల్, మార్చి 26,(వార్త పత్రిక);** పేద ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మ బిక్షమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం స్వాతంత్ర సమరయోధులు నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు ధర్మభిక్షం 15వ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తంగేడుపల్లి రోడ్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు పర్యాయాలు ఎంపీగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి జిల్లాలో ఉన్న సమస్యలను పరిష్కరించారని తెలిపారు. అదేవిధంగా దున్నేవానికి భూమి కావాలని ,గీసేవానికే చెట్టు కావాలని ,పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని తెలిపారు. ముఖ్యంగా రాచకొండ గుట్టల్లో ఏర్పాటు చేయదలచిన ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి రద్దు చేయించిన ఘనత ధర్మ బిక్షం దే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం,గీత పని వాళ్ళ సంఘం నాయకులు నీళ్ల బిక్షపతి, కొందూరు వెంకటేష్, టంగుటూరి రాములు, రొండీ నరసింహ, బద్దుల సుధాకర్ ,రోషనగారి అంజయ్య. దాసరి మనోహర్,కట్టెల లింగస్వామి,దాసరి కృష్ణ ,యాదయ్య,నీళ్ళ సంతోష,తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం కిషోర్ రెడ్డి



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 26:** అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సాయం అందించడం ద్వారా బీకేఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బొంగునూరి కిషోర్ రెడ్డి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 294 డివిజన్ పోచంపల్లి, కొల్తూరి ఐలమ్మ గండి మైసమ్మ 60 గజాల ఇందిరమ్మ కాలనీకి చెందిన సాజిదా బేగం, అశోక్ యాదవ్, 296 డివిజన్ గాగిలాపూర్ ప్రాంతానికి చెందిన ఎస్. దీప అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీకేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డిని సంప్రదించారు.

వెంటనే స్పందించిన కిషోర్ రెడ్డి, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.60,000 ఆర్థిక సాయం మంజూరు చేయించి బాధితులకు అందజేశారు. ఈ మంజూరు పత్రాలను 294 డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరమని, ప్రజల సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి పరిష్కారం అయ్యే వరకు కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో 294 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ.ఆర్. సాదు యాదవ్, నాచారం కృష్ణ, మహేష్ ముదిరాజ్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హక్కుల కోసం గళమెత్తిన అంబర్పేట్... భారీ మహాసభకు సన్నాహాలు



**వార్తాపత్రికమార్చి 26, హైదరాబాద్:** అంబర్పేట్‌లో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం ఘనంగా జరిగింది. తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి బి.వి. రమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు ప్రభుత్వంపై పలు కీలక డిమాండ్లు చేశారు. తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములైన వారికి హామీ ఇచ్చినట్లుగా 250 గజాల స్థలం వెంటనే కేటాయించాలని, ప్రతి ఒక్కరికి 25 వేల రూపాయల పెన్షన్ అందించాలని కోరారు. అలాగే 100 ఎకరాల్లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని, ఒక కోటి రూపాయల రుణాన్ని 50 లక్షల సబ్సిడీతో మంజూరు చేయాలని, కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో ముఖ్య నిర్ణయంగా సుల్తాన్ యాదగిరి, బి.వి. రమణను అంబర్పేట్ కన్వీనర్‌గా నియమించినట్లు ప్రకటించారు. అదేవిధంగా ఎం. లావణ్య, కె. విజయలక్ష్మి, పి. నరసయ్య, ఈ. దేవానంద్, ప్రసాద్, భవాని, గండయ్యలను కమిటీ సభ్యులుగా నియమించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మోత్కూరు మల్లేష్, వి. అరుణ, పి. కమల, ఎల్. స్వరూప, డి. వెంకట్ లక్ష్మి, సత్యనారాయణ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే అంబర్పేట్ నియోజకవర్గ వ్యాప్తంగా భారీ స్థాయిలో మహాసభ నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. ఈ మేరకు నిర్వాహకులు వెల్లడించారు.

## ఎమ్మెల్యేను కలిసిన బండ్లగూడ కాంగ్రెస్ నాయకులు..



**వార్తాపత్రిక గండిపేట్:** గండిపేట్ మండల్ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిహెచ్ఎంసి 121 122 123 డివిజన్స్ పరిధిలో ఉన్న పలు అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో చేపట్టాలని శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యల గురించి వివరించడం జరిగింది స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారిపురం కుమార్ మరియు మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ మాజీ కార్పొరేటర్ బి. సాగర్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి మళ్లీ జ్వలించబోతుందా

**వార్తాపత్రిక, మార్చి 26:హైదరాబాద్:** ఉద్యమకారుల భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చకు వేదిక సిద్ధమవుతోంది. అంబర్పేట్ నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా ఉద్యమ నాయకులు ఒకే వేదికపై కలవబోతున్నారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో, ఉద్యమ నాయకుడు సుల్తాన్ యాదగిరి నాయకత్వంలో రేపు సాయంత్రం 5 గంటలకు 6 నెంబర్ చౌరస్తాలో సమావేశం జరగనుంది. ఈ రౌండ్ టేబుల్ సమావేశం శ్రీనివాస్ యాదవ్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల భవిష్యత్ కార్యాచరణపై చర్చించడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా



డా. ఆర్.ఎస్. ప్రసన్న కుమార్, అలాగే శ్రీనివాస్ యాదవ్ హాజరుకానున్నారు. అంబర్పేట్ నియోజకవర్గంలోని అన్ని పార్టీలకు చెందిన ఉద్యమ నాయకులు, కార్యకర్తలు పార్టీలకు అతీతంగా పాల్గొనాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల భవిష్యత్ దిశ, వారి పాత్ర, సమన్వయం వంటి అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఉద్యమకారుల ఐక్యత ఎంత ముఖ్యమో చర్చలు సాగనున్నాయి.

ఈ మేరకు తెలంగాణ ఉద్యమ నాయకుడు బోయ వెంకట రమణ ప్రకటన విడుదల చేస్తూ, పెద్ద ఎత్తున ఉద్యమకారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# గణపతి పూజతో ఉత్సవాలకు శ్రీకారం





**చౌటుప్పల్, మార్చి 26,(వార్త పత్రిక) :** శ్రీ సీతారాముల కల్యాణ ఉత్సవం సందర్భంగాశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనం కలశస్థాపన అంకురార్పణ ధ్వజారోహణ కార్యక్రమం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులుకత్తి సుధాకర్ శర్మ,పెద్ది కిషోర్ శర్మ వేదమంత్రోచ్ఛారణలతో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ రేపు శుక్రవారం శ్రీరామనవమి సీతారాముల కళ్యాణ ఉత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కళ్యాణ ఉత్సవాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము సుమారు పదివేల మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది చౌటుప్పల పురపాలక ప్రజలు చౌటుప్పల మండల ప్రజలు తప్పకుండా సీతారాముల కళ్యాణాన్ని కన్నుల విందుగా చూసి తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి సంధ్య దంపతులు పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ శ్రీదేవి,గుర్రం వెంకటేశం, వర్గాల వెన్నెల రవి గౌడ్,తూర్పాటి నరసింహ,19 వ వార్డు కౌన్సిలర్ పిల్లలమరి మధుసూదన్ అనిత,బొంగు జంగయ్య గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ,16వ వార్డ్ కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు గౌడ్, సుర్వి నర్సింహ గౌడ్,చిక్క నరసింహ,మాజీ ఎంపీపీ ముత్యాల భూపాల్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,కాసుల వెంకటేష్ గౌడ్,కంచరకుంట్ల వెంకటరెడ్డి,గుజ్జుల సురేందర్ రెడ్డి,బుడుగే బాలకృష్ణ గౌడ్ ,బొబ్బిళ్ళ శ్రీరాములు, ఉడుగు మల్లేష్ గౌడ్,డాకోజి లక్ష్మీనారాయణ,గుజ్జుల రవీందర్ రెడ్డి, భువనగిరి శ్రీనివాస్,వరగంటి బోవయ్య గౌడ్, పెద్దగోని రమేష్ గౌడ్, చైనా బజార్, దీప రాజు, ఉడుగు రమేష్ గౌడ్, చందగల నాగరాజు గౌడ్, పెద్దగోని రమేష్ గౌడ్,పస్తం గంగరాములు,చింతల రవీందర్ రెడ్డి,చింతల రాజు రెడ్డి, బొడ్డు రాజేందర్ రెడ్డి, సంగమేశ్వర,వనం ధనుంజయ,మనుకుంట్ల జంగయ్య గౌడ్,పాశం ఆంజనేయులు,బొబ్బిళ్ళ కాళేశ్వర్,బొబ్బిళ్ళ శ్రీనివాస్, నల్ల పర్వతాలు యాదవ్, మహిళా భక్తులు కొసనం అనురాధ,రాజపేట శ్రీలత , అనూష, మామిడి వెంకటమ్మ, దాడి పద్మ, మల్లీశ్వరి తదితర భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా చందన పాఠశాల వార్షికోత్సవ వేడుకలు







**చౌటుప్పల్, మార్చి 26,(వార్త పత్రిక) :** చందన స్కూల్ వార్షికోత్సవం,సాంస్కృతిక కార్యక్రమ ఉత్సవం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ స్వాగత ఉపన్యాసం చేస్తూ పాఠశాల ప్రగతి నివేదికను సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథి చౌటుప్పల్ మండలం విద్యాశాఖ అధికారి గురువా రావు విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులలో పఠనాసక్తి ని పెంపొందించాలని, బాల్యం నుండి ప్రశ్నించే మనస్తత్వమును అలవాటు చేయాలని, అదేవిధంగా సమతుల ఆహారాన్ని అందజేయడం జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచాలని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మనందరం మారవలసిన అవసరం ఉందని శాస్త్రీయ విజ్ఞానాన్ని అందుబాటులోనికి తీసుకొని రావాలని, మొబైల్స్ నుండి టీవీ కార్యక్రమాల నుండి కొంత దూరంగా విద్యార్థులను ఉంచాలని, విద్యార్థులకు విద్య తో పాటు ఆట పాట మాట సృజనాత్మకతను కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమ విశిష్ట అతిథిగా విచ్చేసిన చౌటుప్పల పురపాలిక కౌన్సిలర్ పాక చిరంజీవి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశల ఆశయాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని కోరారు. విద్యార్థులకు సత్ప్రవర్తన అందిస్తున్న చందన స్కూల్ అభినందించారు. విద్యార్థుల స్థాయికి దిగి విద్యా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమ అతిధి విశ్రాంత సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులలో చక్కటి సౌశీల్యమును పెంపొందించుటకు తల్లిదండ్రులు విద్య నేర్పే గురువులు పాఠశాల యాజమాన్యం, కృషి చేయాలని అన్నారు.

కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా చక్కటి విద్యను అందిస్తూ కాలానుగుణంగా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులలో పిల్లల తల్లిదండ్రులో చైతన్యం తీసుకుని రావడానికి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు దండు అరుణ్ కుమార్ , ప్రైవేటు కళాశాలల యాజమాన్య జిల్లా అధ్యక్షులు శంకర్ , ప్రముఖ వైద్యులు పాశం శివ కుమార్ చక్కటి విద్యను అందిస్తూ కాలానుగుణంగా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులలో పిల్లల తల్లిదండ్రులో చైతన్యం తీసుకుని రావడానికి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు దండు అరుణ్ కుమార్ , ప్రైవేటు కళాశాలల యాజమాన్య జిల్లా అధ్యక్షులు శంకర్ , ప్రముఖ వైద్యులు పాశం శివ కుమార్,ప్రముఖ చిత్రకారులు కూరెళ్ల శ్రీనివాస్,ఉపాధ్యాయ వర్గం పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన అనేక సంస్కృతిక కార్యక్రమాలు పిల్లల తల్లిదండ్రులను అలరించడం జరిగినది. ముఖ్యంగా పద్మావతి కళ్యాణం అను దృశ్య రూపకం తల్లిదండ్రులను ఆకట్టుకున్నది. విద్యార్థులకు ప్రగతి నివేదిక పత్రములను గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను మండల విద్యాశాఖ అధికారి గురువా రావు విద్యార్థులకు అందజేశారు

# ఇంద్రన్న కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం
## కొలను హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 26:** ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రహదారికి శాశ్వత పరిష్కారంగా సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ద్వారా స్థానికులకు ఉపశమనం కలిగిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిజాంపేట్ విలేజ్ ఇంద్రన్న కాలనీలో రహదారి పూర్తిగా దెబ్బతిని కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కాలనీ ప్రజలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలను హన్మంత్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన హన్మంత్ రెడ్డి, సంబంధిత అధికారులతో మాట్లాడి జిహెచ్ఎంసి, మున్సిపల్ నిధుల ద్వారా సీసీ రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయించారు. అనంతరం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని, కాలనీల అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన జీవనం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం కావడంతో ఆనందం వ్యక్తం చేసిన కాలనీ వాసులు, కొలను హన్మంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాలనీ ప్రతినిధులు కుంచెల సైదప్ప, కుంచల రాము, సరళ, లక్ష్మన్న, పి. ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, సభావత్ రామచందర్ నాయక్, క్యాంటీన్ నాగరాజు, వెంకట్ రెడ్డి,



గట్టయ్య, ఆనంద్, మోహన్ రెడ్డి, శ్రీకాంత్ పంతులు, సంపత్ పంతులు, వాసు, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, విష్ణు, రామకృష్ణ, మల్లేష్, రజినీకాంత్, నాని, ప్లంబర్ శీను, మోహన్, శ్రీను, మహేష్, కనకరాజు, వెంకటలక్ష్మి, సత్యవతి, రమణబాబు, రాయుడు, కుంచాల, పాల బిందెల శ్రీనివాస్, శేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ దివ్య చరితం

మంజుల పత్తిపాటి
జనకాత్మజా జానకీ జగదంబ రూపిణి జ్యోతిర్మయి,
శుభలక్షణ శోభితాంగి శశిముఖి శాంతస్వరూపిణి;
రఘువంశ తిలకుడైన రాముని హృదయరత్నమై,
భువనమంత వెలుగొందె భక్తజన పావన సౌభాగ్యము!
మృదుమందహాస విహారిణి మానస సరస్సు కమలమై,
మంగళ గుణగణ గర్భిణి మాతృస్వరూపిణి మాధుర్యమై;
అరణ్యాంతర గాఢవిపినమున అనుబంధమై నిలిచినది,
అనురాగ దీప్తి సాక్షిగా అచంచల సత్యసంకల్పమై!
రామో విగ్రహవాన్ ధర్మో రమణీయ గుణసాగరో,
సీతా సహచర్యమున్ సదా సౌమ్యమూర్తి సుపావనుడు;
సముద్రం సైతం సంభ్రమించు శౌర్య గంభీర వైభవం,
సేతుబంధ కీర్తి సాక్షిగా సాగరమే స్తుతించెను!
విరహాగ్ని వేడిలోనూ విశ్వాస దీప్తి మాయంకాక,
సీతా హృదయం సత్యసింధు స్ఫటికమై నిలిచెను;
రాముని నామస్మరణే రక్షణమై మార్గదర్శిగా,
ధర్మదీపికగా దివ్యదాంపత్య గాథను నిలిపెను!
అశోకవాటికలో ఆర్తిగా నిలిచిన ఆ మంగళ రూపం,
అమృతధారల కన్నీరై ఆకాశమున్ పలికె గాథ;
ఆ దుఃఖ గాఢతను చీల్చి ఆంజనేయుని దర్శనముతో,
ఆశల చిగురులు విరిసె ఆత్మవిశ్వాస సాక్షిగా!



లంకాపురి లయగర్జనలో రామబాణ జ్వాలలతో,
దశముఖ దర్ప దహనమై ధర్మజయం ఘోషించగా;
సీతా రాముల కలయికలో సర్వలోక మంగళ గానం,
సత్యసంధాన సౌభాగ్యమై సకలజన హృదయముల నిండె!
శ్రీరామ సీతల నామమిదే శాశ్వత మంత్రస్వరూపము,
చిత్తశుద్ధి చెలిమెలై చిగురించే చైతన్య దీపము;
భక్తి పరవశ తరంగిణిలో భవసాగరము దాటించు,
పరబ్రహ్మ సాక్షాత్కార పథమిదే పావన సత్యము
చైత్రమాస శుక్లపక్ష నవమి పుణ్యకళ్యాణ పర్వదినంబున,
సేవాసౌభాగ్య సుధాసింధువై నా చిత్తమున్ పరిపూర్ణమై;
మంజుల పత్తిపాటి మృదులకరాంబుజములందు
శ్రీ సీతారామ కల్యాణ కృత్యము సుగంభీరమై సాగుచుండగా,
కరుణామయ! కటాక్ష కృపాప్రవాహమే కలిగించితివి ఈ మహాభాగ్యమున్ రామయ్య!
భక్తి పరవశ హృదయంతో శరణాగతి సమర్పించగా,
జన్మార్థక పరమసాఫల్యమై జయనినాదములై విరిసె!
శ్రీ సీతారామ చరణారవింద సేవాసుధా ప్రసాదమున్ స్ఫూర్తి సింధువై,
మంజుల కలమున్ కళామాత కృపతో పద్యరత్నాల వికాసమై;
భక్తహృదయ భావసుమాల వాక్సుధా ప్రవాహమున్ వెలిగించగా,
సీతారామ కటాక్షమే ధన్యజీవిత సత్యమై నిలిచె!
శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు!
రచన: మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,
చరవాణి
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం.

# సుచిత్ర గన్ పార్క్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి

## జోనల్ కమిషనర్‌కు వీరారెడ్డి నరేందర్ రెడ్డి వినతి



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 26:** ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సుచిత్ర ప్రాంతంలోని గన్ పార్క్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి జోనల్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 287 డివిజన్ సుచిత్రలో ఉన్న వెంకటేశ్వర ఎంక్లేవ్ కాలనీ గన్ పార్క్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి ముందుకొచ్చారు. ఈ మేరకు ఆయన కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. తమ ప్రాంతంలో యువత, వృద్ధులు ఆరోగ్యంగా ఉండేందుకు, వ్యాయామానికి అనుకూల వాతావరణం కల్పించేందుకు గన్ పార్క్‌లో ఓపెన్ జిమ్ అవసరం ఎంతో ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు సమీపంలోనే వ్యాయామ సదుపాయాలు ఉంటే ఆరోగ్య చైతన్యం పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ పింకేష్ కుమార్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. స్థానిక ప్రజలు ఈ డిమాండ్‌కు మద్దతు తెలుపుతూ, గన్ పార్క్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నారు.

# గుంతల మయంలో వలిగొండ రోడ్డు ప్రజల తీవ్ర ఇబ్బందులు





**చౌటుప్పల్, మార్చి 26,(వార్త పత్రిక) :**చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు నిర్మాణం సరిగ్గా లేకపోవడంతో గుంతల మయంగా మారింది. ఈ రోడ్డులో ప్రయాణించే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డులో ఉన్న గుంతల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని ప్రజలు పేర్కొన్నారు.ప్రతి రోజు వందల సంఖ్యలో లారీలు,బస్సులు,ఆటోలు,ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గం ఇప్పుడు ప్రమాదాల కేంద్రంగా మారడంతో వాహనదారులు భయంతో ప్రయాణిస్తున్నారు. వాహనదారులు గుంతలను తప్పించుకునే ప్రయత్నంలో ఎదురుగా వస్తున్న వాహనాలతో ఢీకొని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.ప్రత్యేకంగా ద్విచక్ర వాహనాదారులు రాత్రివేళలో దీపాల వెలుతురు తక్కువగా ఉండడం వల్ల గుంతలు కనిపించక జారీ పడే ప్రమాదం ఉంది.వాహనాలు గుంతల్లో ఇరుక్కుపోవడంతో గంటలకొద్ది ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది.ఉద్యోగులు,విద్యార్థులు సమయానికి గమ్యస్థానాలను చేరుకోలేక ఇబ్బంది పడుతున్నారు.రోడ్డు పక్కనే ఉన్న చిరు వ్యాపారులకు దుమ్ముధూళి తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
మున్సిపల్ సిబ్బంది, స్థానిక కౌన్సిలర్ వెంటనే స్పందించి రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలనీ అన్నారు

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**– నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలను హన్మంత్ రెడ్డి**



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 26:** ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సాయం అందజేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి మానవత్వాన్ని చాటారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. చికిత్స ఖర్చులకు తగిన ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన హన్మంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా శస్త్రచికిత్సలకు అవసరమైన ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఈ సందర్భంగా బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు (చెక్కులు) అందజేశారు.
ఈ సందర్భంగా దూలపల్లి వాసి మేఘన దప్పుకు రూ.30,000, జీడిమెట్లకు చెందిన వీరమళ్ళ శ్రీరాములకు రూ.60,000, కుత్బుల్లాపూర్‌కు చెందిన సావిత్రి మానెనూర్‌కు రూ.41,000, బహదూర్‌పల్లికి చెందిన ఆర్. సతీష్‌కు రూ.55,000, దూలపల్లికి చెందిన తుడుము రాజ్‌కుమార్‌కు రూ.17,500 ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు గొప్ప ఆదరణగా నిలుస్తోందని, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు మారారు..దోపిడీ మారలేదు భగత్ సింగ్ ఆశయాలను అంగడి సరుకు చేస్తారా

**-సామ్రాజ్యవాద,మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పివైఎల్ జిల్లా కార్యదర్శి పర్సిక రవి సమరశంఖం**

**-ఉరితాడును ముద్దాడిన వీరుల వారసత్వాన్ని అందిపుచ్చుకుందాం**

**-నిరుద్యోగ రక్కసిని తరిమికొట్టేందుకు యువతరం కదనరంగంలోకి రావాలి**

**-తెల్ల దొరలు పోయి..నల్ల దొరల పాలన సాగుతోంది-పివైఎల్ నిప్పులు**



**వార్తాపత్రిక:టేకులపల్లి,మార్చి 26 :**నాడు బ్రిటిష్ తుపాకులకు ఎదురొడ్డి ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్,రాజ గురు, సుఖదేవ్‌ల త్యాగాలను నేటి పాలకులు అంబానీ,అదానీల కాళ్ల దగ్గర తాకట్టు పెడుతున్నారు"అని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్)జిల్లా కార్యదర్శి పర్సిక రవి నిప్పులు చెరిగారు.భగత్ సింగ్ 95వ వర్ధంతి వారోత్సవాల సందర్భంగా ఇల్లందులో నిర్వహించిన సభలో ఆయన అత్యంత ఆవేశంగా ప్రసంగించారు.దేశం అంటే మట్టి కాదు..దేశం అంటే మనుషులు!కానీ నేడు మోడీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ కంపెనీలకు రాసిస్తోంది.చమురు,గ్యాస్,గనులు..చివరకు గాలిని కూడా అమ్మేసే దుస్థితికి ఈ దళారీ పాలకులు దిగజారారు.దేశ సంపద దోచుకుంటుంటే యువత మౌనంగా ఉండాలా?అని ప్రశ్నించారు.డిగ్రీలు పూర్తి చేసి కూలీ పనులకు వెళ్తున్న యువత ఆక్రోశం ప్రభుత్వాలకు వినబడటం లేదా?ఎన్నికల ముందు ఉచిత వాగ్దానాలతో ఓట్లు దండుకుని,గెలిచాక నిరుద్యోగుల గొంతు కోస్తున్న పాలకుల తాట తీయాల్సిన సమయం వచ్చింది.యువత మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి,అసలు సమస్యలైన కూడు,గూడు,గుడ్డను మరుగున పరుస్తున్నారు.భగత్ సింగ్ స్ఫూర్తితో ఈ మతోన్మాద శక్తులను తరిమికొట్టాలి.తమ ఆయుధ వ్యాపారం కోసం ఇరాన్,ఇరాక్ లాంటి దేశాలపై దాడులు చేస్తున్న అమెరికా సామ్రాజ్యవాదాన్ని గడ్డపై అడుగు పెట్టనివ్వకూడదు.స్వేచ్ఛ కోసం భగత్ సింగ్ చిందించిన రక్తం సాక్షిగా..మరో స్వాతంత్ర్య పోరాటానికి యువతరం సిద్ధం కావాలి.ఈ నెల మార్చి 30న ఇల్లందు మండలం కొమరారంలో నిర్వహించే భారీ కాగడాల ప్రదర్శనను విజయవంతం చేసి,పాలకుల గుండెల్లో నిద్రపోవాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యనగంటి లాజర్,అటికం శేఖర్,కోడెం రవి,పూనెం సమ్మయ్య,రావూరి ఉపేందర్ తదితరులు పాల్గొని పాలకులకు వ్యతిరేకంగా గళం విప్పారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గ విభజనపై అసెంబ్లీలో చర్చ

**– మాట్లాడుతున్న రాజేంద్రనగర్ స్థానిక ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్**



**వార్తాపత్రిక గండిపేట్:** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సైబరాబాద్, హైదరాబాద్ మరియు ఫ్యూచర్ సిటీ లుగా మూడు వేర్వేరు విభాగాలుగా విభజించడంపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. పాలనాపరమైన ఇబ్బందులు, నియోజకవర్గం మూడు వేర్వేరు కమిషనరేట్లు/పరిధుల కిందకు రావడం వల్ల సామాన్య ప్రజలు పాలనాపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు.ఒకే నియోజకవర్గం వేర్వేరు జోన్లలో ఉండటం వల్ల అభివృద్ధి పనులు మరియు పోలీసు యంత్రాంగం మధ్య సమన్వయం లోపిస్తోందని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని పూర్తిగా సైబరాబాద్ లేదా ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తీసుకువచ్చి, ఒకే కమిషనరేట్ కింద ఉంచాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.
ఈ విభజనను సరిదిద్ది, పరిపాలనను క్రమబద్ధీకరించడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు...

# రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను నివారించాలి

**- మద్యం, సెల్ ఫోన్, అతివేగంతోనే ప్రమాదాలు**

**- అరైవ్- ఆలివ్ లో ప్రజా ప్రతినిధులు భాగస్వాములై అవగాహన కల్పించాలి**

**- పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్**




**మెదక్ జిల్లా, పాపన్న పేట, మార్చి 26:(వార్తాపత్రిక ప్రతినిధి) :** రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అర్రేవ్ అ లీవ్" కార్యక్రమం లో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా" అరైవ్ -అలైవ్" అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ లలో ప్రజలకు ప్రమాదాల నివారణకు తమ వంతు గా ప్రజలకు రోడ్డు భద్రత, నియమాలు, నిబంధనల పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు ఎంతో ప్రాధాన్యత నిచ్చి అరైవ్- అలైవ్ కార్యక్రమం తో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలన్న తలంపుతో చేపట్టిన వారోత్సవాల్లో బాగంగా మెదక్ ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు గురువారం ప్రజా ప్రతినిధులను సైతం




అవగాహన సదస్సులో భాగస్వాములుగా చేయాలన్న తలంపుతో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు.వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణ కవచంల ఉంటుందని అందువల్ల ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తోపాటు సీటు బెల్టు ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటుబెల్టు ఉపయో గించకపోవడ ంవల్లజరుగుతున్నాయన్నారు. రోడ్డు భద్రత అనేది కేవలంపోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి వాహనదారుడు ప్రతి పౌరుడు బాధ్యతగావ్యవహరించినప్పుడే ప్రమాదా లనుగ ణనీయంగా తగ్గించవచ్చునని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వారికి సూచించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు రాంగ్ రూట్లో నడపకూడదని తెలియజేశారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్లను ఉప యోగించొద్దని, సెల్ ఫోన్ లో
ఇతరులతో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. చలికాలంలో మంచు కారణంగా ఓవర్‌టేక్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఇఓ , వివిధ గ్రామాల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, శిక్షకులు పోలీసులు ఉన్నారు.

# విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల పై అవగాహన



**చౌటుప్పల్, మార్చి 26,(వార్త పత్రిక) :**చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ రామ వేడుకలు ఘనంగా చేశారు.అలాగే ట్రాఫిక్ ఎస్ ఐ ఆంజనేయులు విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు విద్యార్థులకు 21 ఇయర్స్ దాటిన పిల్లలకు లైసెన్స్ తప్పక తీసుకోవాలని అన్నారు అలాగే విద్యార్థులు లైసెన్స్ లేకుండా బైకు నడపడాలని అన్నారు రోడ్డుపై సిగ్నల్స్ వద్దనే రోడ్డు దాటవలనని అన్నారు విద్యార్థులు తల్లిదండ్రులకు బైక్ పై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలని చెప్పాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ సైదిరెడ్డి మరియు స్కూల్ చైర్మన్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ ఉజ్జిని మంజుల,
ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా కొనపురి సాంబశివుడు 15వ వర్ధంతి



**చౌటుప్పల్, మార్చి 26,(వార్త పత్రిక) :**యాదవ జేఏసి వైస్ చైర్మన్, బిసివైపి పార్టీ రాష్ట్ర పిఎసి మెంబర్ చిలుకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ బస్టాండ్ చౌరస్తాలో తాడిత, పీడిత ప్రజల ఆశాజ్యోతి, బహుజన ముద్దుబిడ్డ కొనపురి సాంబశివుడు (ఐలన్న) 15వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, సాంబశివుడు నక్సలైట్ ఉద్యమంలో ఉన్నప్పటికీ చివరికి సమాజ మార్పు కోసం ప్రజల మధ్యకి వచ్చి, బహుజన హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని గుర్తుచేశారు.ఆయన ఆశయాలు సామాజిక న్యాయం, సమానత్వం, పీడిత వర్గాల అభివృద్ధి నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.చిలుకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సాంబ శివుడు (ఐలన్న) గఆశయాలు ప్రతి బహుజనుడికి ప్రేరణ.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో ఉన్న అన్యాయాలను ఎదుర్కొని, పీడిత వర్గాల హక్కుల సాధన కోసం పోరాడటం మనందరి బాధ్యత" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ,అంబార్పేట శ్రీనివాస్ యాదవ్,బెల్లి చంద్రశేఖర్, అచ్చన శ్రీనివాస్ యాదవ్, నారి మల్లేష్ యాదవ్,నెలికంటి
రాఘవేంద్ర యాదవ్,గోగు లింగం యాదవ్, నారి మల్లేశం ,అడెపు బిక్షపతి ,దాసరి లవలేష్ సుక్క కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సీఎం చంద్రబాబుతో మంత్రి సవిత

**- చంద్రబాబును విప్ కాల్వ, ఎమ్మెల్యే అమిలినేనితో కలిసిన మంత్ర**

**- ఆర్డీటీ రెన్యూవల్ పునరుద్ధరించినందుకు ధన్యవాదాలు**

**- కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల పేదలకు ఎంతో మేలు : మంత్రిసవిత**



**వార్తాపత్రిక ప్రతినిధి అనంతపురం :**ఉమ్మడి అనంతపురం వాసుల వరప్రదాయిని రూరల్ డవలప్ మెంట్ ట్రస్టు విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఏ)ను పునరుద్ధరించడానికి మీరు చేసిన కృషి మరువలేనది... మీ రుణం తీర్చలేనిదని... ఎందరో పేదలకు మేలు చేసిన వారయ్యారు... ఆ ప్రాంతవాసుల తరఫున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం' అని సీఎం చంద్రబాబుకు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో కలిసి రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. ఈ మేరకు గురువారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. 60 ఏళ్ల నుంచి ఆర్డీటీ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆపద్బాంధవిలా నిలుస్తూ, సామాజిక సేవలు అందిస్తోందని తెలిపారు. స్పెయిన్ నుంచి వచ్చిన విన్సెంట్ ఫెర్రర్, ఆన్ ఫెర్రర్ దంపతులు అనంతపురంలోని వెనుకబడిన ప్రాంతాలను చూసి చలించిపోయారన్నారు. ఆర్డీటీ సంస్థను స్థాపించి పేదలకు విద్య, వైద్య సేవలు అందించారన్నారు. ఇళ్లు లేని వేలాది మందికి గృహ సదుపాయం కల్పించారని, మరికొందరు పేదలకు వ్యవసాయం కోసం భూము లిచ్చారని, ఆధునిక పనిముట్లు అందిస్తూ రైతులకు తోడుగా నిలిచారని కొనియాడారు. ముఖ్యంగా, క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందజేశారని, ఎందరో అనంతపురం క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన సందర్భాలున్నాయన్నారు. ఆర్డీటీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుతో ఎందరో పేద రోగులకు, గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. అత్యవసర చికిత్స కోసం బెంగళూరుకో, హైదరాబాద్‌కో వెళ్లాల్సిన అవసరం తప్పిందన్నారు. ముఖ్యంగా గర్భిణులకు ఈ ఆసుపత్రి ఓ వరమన్నారు. వేలాది మంది పేద బిడ్డలను చదివించి ఆ సంస్థ ప్రయోజకులను చేసిందని మంత్రి కొనియాడారు. ఆర్డీటీ నిధుల సమీకరణలో కీలకమైన విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఎ)ను కేంద్ర ప్రభుత్వం నిలిపేసిందన్నారు. ఈ సమస్య గురించి చెప్పగానే, తక్షణమే స్పందించి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్.సి.ఆర్.ఎ)ను పునరుద్ధరించినందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్డీటీ సేవలు మరోసారి ప్రారంభం కావడం వల్ల వేలాది మంది పేదలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఉమ్మడి అనంతపురం వాసులు జీవితాంతం రుణపడి ఉంటారన్నారు. పేదలకు మేలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని, ప్రజా సంక్షేమమే ప్రథమ ధ్యేయమని సీఎం చంద్రబాబు చెప్పినట్లు మంత్రి సవిత గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.

## బాచుపల్లిలోలోప్రగతి నగర్‌లో సీలింగ్ భూముల నోటీసులపై ఆగ్రహం

**- రద్దు చేయాలంటూ డిప్యూటీ ఎమ్మార్వో, ఆర్డీవో లకు ఫిర్యాదు**






**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మార్చి 26:** బాచుపల్లి ప్రగతి నగర్ ప్రాంతానికి చెందిన పలు అపార్ట్మెంట్లు, ప్లాట్లకు"సీలింగ్ భూములు" పేరుతో కలెక్టర్ కార్యాలయం నుంచి నోటీసులు జారీ కావడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సరైన రికార్డులు, అనుమతులు ఉన్నప్పటికీ నోటీసులు ఇవ్వడం అన్యాయమని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు.
నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బాచుపల్లి--ప్రగతి నగర్ ప్రాంతానికి చెందిన పలువురు బాధితులు కలెక్టర్ కార్యాలయం జారీ చేసిన నోటీసులపై స్పందిస్తూ, వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ ఆస్తులు అన్ని చట్టబద్ధమైన అనుమతులతోనే ఉన్నాయని, సీలింగ్ భూముల పరిధిలోకి వస్తాయా లేదా అనే అంశంపై స్పష్టత లేకుండానే నోటీసులు ఇవ్వడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.
ఈ నేపథ్యంలో బాధితులు డిప్యూటీ ఎమ్మార్వో, ఆర్డీవో లకు ఫిర్యాదు చేశారు. సంబంధిత అధికారుల వద్ద తమ రికార్డులను సమర్పించి సమస్యను పరిష్కరించాలని కోరారు.
అధికారులు వెంటనే స్పందించి, అనవసరంగా జారీ చేసిన నోటీసులను రద్దు చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రెవెన్యూ కార్యాలయం వద్ద బాధితులందరితో కలిసి ధర్నా నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ముద్దులొలికే చిన్నారులకు 'అక్షర'దీవెన..గర్భిణీలకు 'శ్రీమంతం'



**వార్తాపత్రిక:టేకులపల్లి,మార్చి 26 :**టేకులపల్లి మండలం,బొమ్మనపల్లి సెక్టార్ పరిధిలోని కొత్తతండా-1 అంగన్వాడీ కేంద్రంలో గురువారం నాడు సామూహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాసాల కార్యక్రమం అత్యంత వేడుకగా జరిగింది.సెక్టార్ సూపర్వైజర్ వాసవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ ప్రాజెక్ట్(సిడిపిఓ)తార ముఖ్య అతిథిగా హాజరై,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీడీపీఓ తార మాట్లాడుతూ,ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు మరియు చిన్న పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తల్లీబిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,అంగన్వాడీల్లో అందించే సేవల వల్ల మాతా శిశు మరణాలను అరికట్టవచ్చని ఆమె పేర్కొన్నారు.అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించి,చిన్నారులకు అక్షరాభ్యాసం మరియు అన్నప్రాసన కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు.ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి సర్పంచ్ సుజాత,ఉప సర్పంచ్ శంకర్,కొత్తతండా సర్పంచ్ తారాచంద్,ఉప సర్పంచ్ కుమార్,పంచాయతీ సెక్రటరీ కృష్ణ చైతన్య పాల్గొన్నారు.అలాగే అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి,విజయ,పద్మ,రోజా,రమ ఐశ్రీ మరియు పెద్ద సంఖ్యలో గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.

# మక్కా యాత్రకు బయలుదేరుతున్న ముస్లిం సోదరులకు ఘనంగా సన్మానాలు



**తుగ్గలి మార్చి 26 (వార్త పత్రిక):-**మండలం పరిధిలోని రాంపురం కొట్టాల కు చెందిన 25 మంది ముస్లిం సోదరులు ఉమ్రా యాత్రలో భాగంగా మక్కాకు మౌలానా అబ్దుల్ జలీల్ ఆధ్వర్యంలో శుక్రవారం బయలుదేరుతుండడంతో గురువారం వారికి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి, సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పవిత్ర మక్కా యాత్రకు బయలుదేరుతున్న ముస్లిం సోదరులకు గ్రామ ప్రజలు, బంధువులు, మిత్రులు కలిసి ఘనంగా సన్మానాలు చేశారు. సన్మాన కార్యక్రమం భావోద్వేగాలతో నిండిపోయింది. కుటుంబ సభ్యులు కంటతడి పెట్టుకుంటూ, "మీ యాత్ర సాఫల్యం కావాలి, అల్లాహ్ దయ మీతో ఉండాలి" అని ఆశీర్వదించారు. పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి యాత్రికులకు దీవెనలు అందించారు.
ఈ సందర్భంగా యువత, పెద్దలు కలిసి పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. బెంగళూరు నుండి వచ్చిన మత గురువు పజ్లర్ రెహ్మాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మక్కా యాత్ర ఎంతో పవిత్రమైనది అని పేర్కొంటూ, జీవితంలో ఒకసారి అయినా ఈ యాత్ర చేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. యాత్రికులు కూడా తమ భావాలను పంచుకుంటూ, "మా కోసం ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మక్కా చేరుకున్న తర్వాత అందరి కోసమూ ప్రార్థనలు చేస్తాము" అని తెలిపారు.
యాత్రికులు బయలుదేరే సమయంలో గ్రామంలో ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడింది. వారి ప్రయాణం సుఖసంతోషాలతో సాగాలని అందరూ ఆకాంక్షించారు. అల్లాహ్ కృపతో యాత్ర విజయవంతం కావాలంటూ అల్లాను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మత పెద్దలు ముల్లా కాసిం సాహెబ్, జిలకర కమల్ భాష, హజరత్ హోరన్ రషీద్, సర్పంచ్ షేక్ లడ్డు కమల్ భాష టిడిపి మండల ఉపాధ్యక్షులు వెంకట్రామ చౌదరి, వైయస్సార్ సిపి నాయకులు సయ్యద్ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# సత్య స్వరూపుడు.. ధర్మరక్షకుడు శ్రీరాముడు

**- మన సనాతన సంప్రదాయం జీవ చైతన్యాన్ని, ఉనికిని, గమ్యాన్ని నిర్దేశించే నాలుగు ప్రధాన లక్ష్యాల్ని చెప్పింది. అవే ధర్మ, అర్థ, కామ, మోక్షాలు**



**వార్తాపత్రిక ప్రతినిధి అనంతపురం :**పూర్వం అయోధ్యలో దశరథ మహారాజు పాలిస్తున్నప్పుడు, అతని నాలుగు కుమారులలో అతి ప్రధానుడు శ్రీరామచంద్రుడు. అతడు కేవలం రాజకుమారుడు కాదు అతడు ధర్మం స్వయంగా రూపం ధరించిన విగ్రహం. వాల్మీకి మహర్షి చెప్పినట్లు "రామో విగ్రహవాన్ ధర్మః" అమూర్తమైన ధర్మం మానవ రూపం ధరించినట్లు శ్రీరాముడు.
ఒకసారి దశరథుడు కైకేయికి ఇచ్చిన రెండు వరాల వల్ల, రాముడికి అభిషేకం జరగాల్సిన రోజునే అరణ్యవాసం విధించబడింది. రాముడు క్షణం కూడా ఆలోచించలేదు. తండ్రి మాటను తప్పకూడదని, సింహాసనం వదిలేసి 14 సంవత్సరాలు అడవులకు వెళ్లాడు. తన సౌఖ్యం కంటే తండ్రి సత్యాన్ని కాపాడటం ముఖ్యమని భావించాడు. ఇది అతని పుత్ర ధర్మం.
అరణ్యంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నా, రాముడు ఎప్పుడూ సత్యం నుంచి తప్పలేదు. తాటకి, సుబాహు, మారీచుడు, రావణుడు వంటి లోకకంటకులను సంహరించి ధర్మాన్ని రక్షించాడు. శత్రు వైపు నుంచి వచ్చిన విభీషణుడికి కూడా శరణం ఇచ్చి శరణాగత ధర్మం పాటించాడు.
రావణ సంహారం తర్వాత సీతాదేవిని తీసుకొచ్చినప్పుడు, ప్రజల మనసులో సందేహం రావడంతో రాముడు బాధతోనైనా సీతను అగ్ని పరీక్ష చేయించాడు. తర్వాత రాజ్యపాలనలో ప్రజలు "రాముడు తన భార్యను అడవులకు పంపాడు" అని అసంతృప్తి చెందడంతో, ప్రాణసమానురాలైన సీతను కూడా పరిత్యజించాడు. ఇది అతని రాజ ధర్మం --- వ్యక్తిగత సుఖం కంటే ప్రజా భిప్రాయం ముఖ్యం అని నిరూపించాడు.
భరతుడు అరణ్యానికి వచ్చి "రాజ్యం స్వీకరించమని" వేడుకున్నప్పుడు కూడా రాముడు నిరాకరించాడు. "తండ్రి ఇచ్చిన మాటను ఎప్పుడూ తప్పను. రాముడు రెండు మాటలు మాట్లాడడు" (రామో ద్విర్నాభిభాషతే) అని చెప్పి, పూర్తి 14 సంవత్సరాలు అరణ్యవాసం పూర్తి చేసి మాత్రమే అయోధ్యకు తిరిగి వచ్చాడు.ఇలా శ్రీరాముడు ధర్మాన్ని, సత్యాన్ని, ప్రజా కల్యాణాన్ని తన జీవితంలో అమర్చి చూపించాడు. అతని పాలనలో ఎవరికీ ఆకలి లేదు, దొంగతనం లేదు, అన్యాయం లేదు --- అదే రామరాజ్యం.
ఇదే శ్రీరాముడి మహిమ. ధర్మం, అర్థం, కామం, మోక్షం --- నాలుగు పురుషార్థాలను సమన్వయం చేసుకొని మానవుడు ఎలా దైవత్వం సాధించవచ్చో శ్రీరాముడు జీవంతం చూపిన ఆదర్శం.

## బీటీపీ కాలువకు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందించండి..ఎమ్మెల్యే అమిలినేని



**- కాలువ పనులు మరింతా వేగంగా జరిగేలా చూడండి**

**వార్తాపత్రిక ప్రతినిధి కళ్యాణదుర్గం విజయవాడలోని :** నీటిపారుదల శాఖ మంత్రి కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడు కలసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ..కళ్యాణదుర్గం ప్రాంత జీవనాడి బీటీపీ కాలువ కోసం భూములు ఇచ్చిన రైతులకు పూర్తి స్థాయిలో పరిహారం అందించాలని అందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి కాలువ పనులు మరింత వేగంగా జరిగేలా చూడాలని నీటిపారుదల శాఖ మంత్రివ ర్యులు నిమ్మల రామానాయుడు కార్యాల యలంలో కలసి విన్నవించిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు

## లాటరీ పద్ధతిలో ఇందిరమ్మ ఇల్లు అందజేత...



**వార్తాపత్రిక గండిపేట్:** గండిపేట్ మండల పరిధిలోని గండిపేట్ ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో, లాటరీ పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను, ఎంపిక చేశారు, ఈ కార్యక్రమంలో, గండిపేట్ ఎమ్మార్వో, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి పండుగ సందర్భంగా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి సమావేశం





**వార్త పత్రిక షాద్ నగర్ మార్చ్ 26:**శ్రీరామ నవమి పండుగను దృష్టిలో ఉంచుకుని గురువారం షాద్ నగర్ పోలీస్ స్టేషన్‌లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శాంతి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఏసీపీ అధ్యక్షత వహించారు. షాద్ నగర్ పట్టణం మరి యు పరిసర ప్రాంతాలకు చెందిన వివిధ మతాల ప్రతినిధులు, మత గురువులు, సామాజిక నాయకులు, ప్రజాప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మత పెద్దలు మరియు స్థానిక నాయకులు రామ నవమి పండుగను పరస్పర అవగాహనతో, ఐక్యతతో మరియు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. సమాజంలో శాంతి, సౌహార్ద్రతలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని వారు అభిప్రాయపడ్డారు.
ఏసీపీమాట్లాడుతూ పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరఫున అన్ని రకాల భద్రతా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలను ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిర్వహించాలని స్పష్టంగా ఆదేశించారు. ఎవరైనా కావాలని శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేసినా లేదా మతభావాలను దెబ్బతీసే చర్యలకు పాల్పడినా,వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశాన్ని షాద్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు, మత పెద్దలు మరియు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.పండుగల సంద ర్భంగా ప్రజలందరూ పరస్పర గౌరవంతో, స్నేహ భావంతో, ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహి ంచుకోవాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# నూతనంగా ఎన్నికైన జిల్లా సర్పంచుల ఫోరం జనరల్ సెక్రటరీ కి సన్మానం

**– సన్మానించిన మల్కాపురం గ్రామ బీఆర్ఎస్ కన్వీనర్ ముదిగొండ వెంకటేష్**



**చౌటుప్పల్, మార్చి 26,(వార్త పత్రిక) :**యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల ఫోరం జనరల్ సెక్రటరీ గా ఎన్నికైన గిర్కాటి నిరంజన్ గౌడ్ అన్నకి ఘనంగా సన్మానించిన మల్కాపురం గ్రామ బీఆర్ఎస్ కన్వీనర్ ముదిగొండ వెంకటేష్ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచుల ఫోరం జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన సందర్భంగా సర్పంచుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటు పడతానని నా ఎన్నికకు కృషి చేసిన పెద్దలకి హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కృష్ణ, ఆంధోల్ మైసమ్మ మాజీ చైర్మన్ శ్రీధర్ గౌడ్,వార్డు సభ్యులు,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజు,మాజీ మార్కెట్ డైరెక్టర్ చాంద్ పాషా,గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో విద్యారంగ, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించమని అడుగుతే అక్రమ అరెస్టుల

**– ఎస్.ఎఫ్.ఐ మరిపెడ మండల కార్యదర్శి పెద్దపులి బాసు**




**వార్త ప్రతిక :-మరిపెడ :**నిన్న జరిగినటువంటి హైదరాబాద్ ఛలో అసెంబ్లీలో అక్రమ అరెస్టులను ఖండిస్తూ, మరిపెడ మండలం, గుండెపుడి గ్రామంలో ఎస్ఎఫ్ఐ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పెద్దపులి బాసు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించమని అడుగుతే అక్రమ అరెస్టులు చేసి పోలీసుల తో రౌడీయిజం చేపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చే.ముందు.6.గ్యారంటీలతోపాటు ఏడో గ్యారెంటీ నిరసన చేసుకునే హక్కు, స్వేచ్ఛ అందరికీ ఉంటుందని చెప్పి నేడు పోలీసులచే విద్యార్థి సంఘ నాయకుల పై దాడి చేయించడం ఒక నియంత చర్యని మండిపడ్డారు.. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిస్థాయిలో విపలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి 20% నిధులు కేటాయించి నిరుద్యోగ జాబ్ క్యాలెండర్ ని విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మరిపెడ మండలం డిమాండ్ చేస్తా ఉన్నది లేదంటే రానున్న రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రమైన కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల నాయకులు జగన్, మహేష్, లింగా, పండు,గోపి, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు


# కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను వెంటనే సప్లై చేయాలి

**:- సిపిఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి**




**పత్తికొండ మార్చి 26(వార్త పత్రిక):-**పత్తికొండ పట్టణంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు సప్లై చేయాలని హోటల్ యాజమాన్యంతో కలిసి గురువారం నాలుగు స్తంభాల దగ్గర ధర్నా కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి సిఐటియు కార్యదర్శి రవిచంద్ర అధ్యక్షత వహించగా సిపిఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి సిపిఎం సీనియర్ నాయకులు రంగారెడ్డి హోటల్ యాజమాన్య నాయకులు గుండప్ప మాట్లాడుతూ యుద్ధం పేరుతో హోటళ్లకు గ్యాస్ అప్లై ఆగిపోవడం వలన హోటల్లో పని చేసేటటువంటి కార్మికులు యజమానులు చాలా ఇబ్బందులు పడుతున్నారని గత వారం రోజులుగా పత్తికొండ పట్టణంలో ఉన్నటువంటి టిఫిన్ హోటల్ మూతపడ్డాయని వెంటనే గ్యాస్ ఏజెన్సీల ద్వారా కమర్షియల్ సిలిండర్లు సప్లై చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గోపాలు ప్రయాణాట్యమండలి అధ్యక్షులు రమేష్ రైతు సంఘం మండల అధ్యక్షులు రాజుల కారప్ప హోటల్ యజమానులు కేశవయ్య పాండు రాజు భాష కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామ నవమి సందర్భంగా కోకో పోటీలు నిర్వహించిన తుగ్గలి నాగేంద్ర



**తుగ్గలి మార్చి 26(వార్తాపత్రిక):-**శ్రీరామ నవమి సందర్భంగా కోకో పోటీలు నిర్వహించిన ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మరియు టీడీపీ యువనేత తుగ్గిలి మణికంఠ హాజరయ్యారు.అనంతరం కోకో క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసి వారిని ప్రోత్సహించారు.టిడిపి యువనేత తుగ్గిలి మణికంఠ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. క్రీడలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని తుగ్గలి మణికంఠ పేర్కొన్నారు.

# జాతీయ యువ నాయకత్వ వర్క్‌షాప్‌కు ఎలమకంటి సందీప్ ఎంపిక




**వార్త ప్రతిక :-పాలకుర్తి :**పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన యువ చైతన్య యూత్ ప్రధాన కార్యదర్శి ఎలమకంటి సందీప్ జాతీయ స్థాయి టిబి ఌ డా.టిబి యువ నాయకత్వ వర్క్‌షాప్ కు ఎంపికయ్యారు. యువతలో నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించి, టిబి నిర్మూలనలో వారి పాత్రను బలపరచడం లక్ష్యంగా ఈ వర్క్‌షాప్ నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం మార్చి 27--28, 2026 తేదీలలో న్యూ ఢిల్లీలోని జాతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ సంస్థ (చీ×ఎఖీఔ) లో జరుగనుంది. దేశవ్యాప్తంగా ఎంపికైన 80 మంది యువ నాయకులు ఇందులో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా ఎలమకంటి సందీప్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి వేదికపై పాల్గొనే అవకాశం రావడం గర్వకారణమని తెలిపారు. తనను ఎంపిక చేసిన నిర్వాహకులకు మరియు ఈ అవకాశాన్ని కల్పించిన మేరా యువ భారత్ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# నిస్వార్థ ప్రజా నాయకుడు ధర్మ బిక్షం జీవితం నేటి తరానికి ఆదర్శనీయం



**– నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆత్మ కమిటీ చైర్మన్**

**వార్త ప్రతిక :-కురవి :**నిస్వార్థ ప్రజా నాయకుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం జీవితం నేటి సమాజానికి ఆదర్శనీయమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు.కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో బొమ్మ గాని ధర్మ బిక్షం15వ వర్ధంతి గీతా పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు దొంతు రాశీమ్మూర్తి అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి వారి చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళి అర్పించి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధునిగా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వామ్య ,నిజాం నిరంకుశ పాలనపై పోరాడి, ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించి సిపిఐ నిర్మాణశీలో కీలక భూమిక పోషించి దున్నే వాడికి భూమి, గీసే వానికి చెట్టు అనే నినాదం.తో మొట్టమొదటిసారి గౌడ కార్మికులకు సంఘాన్ని ఏర్పాటు చేసి అనేక హక్కులు సాధించి పెట్టిన గౌడ జన బాంధవుడు ధర్మ బిక్షం అని కొనియాడారు.పేద పిల్లల కోసం హాస్టల్ ఏర్పాటు చేసి ఎందరో విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించారు సమాజమే ఇల్లు అనుకొని ఎలాంటి కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోకుండా తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం, ప్రజల హక్కుల పరిష్కారం కోసం ఉద్యమాలు చేసిన ఆదర్శ కమ్యూనిస్టు అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, బొల్లం విజయ్, బొల్లం అనిల్, కార్యాల కృష్ణ, ఆవుల మధు, వెంకన్న, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు

# వీరారం సర్పంచ్ గుండె రాములు కి ఘన సత్కారం




**వార్త ప్రతిక :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లోని వీరారం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా గుండె రాములు ( ఆర్ఎంపి ) ని వారి గురువు డా. రామడుగు వేణుగోపాల్ రావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఆత్మీయ వాతావరణంలో, గురువు–శిష్య సంబంధానికి ప్రతీకగా ఎంతో ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా డా. రామ డుగు వేణుగోపాల్ రావు మాట్లాడుతూ, గుండె రాములు సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందిస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారని అన్నారు. ప్రజల సమస్యల పట్ల ఎప్పుడూ స్పందిస్తూ, నిస్వార్థంగా సేవ చేయడం వల్లనే ఆయనను గ్రామ ప్రజలు సర్పంచ్‌గా ఎన్నుకున్నారని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి దిశగా ఆయన మరింత కృషి చేసి, వీరారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే గుండె రాములు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి సర్పంచ్‌గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గురువు ఆశీర్వాదం తనకు మరింత శక్తిని ఇస్తుందని, గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబ సమస్య తన సమస్యగా భావించి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారి శిష్యులు ఏర్జర్ల గ్రామానికి చెందిన శానం మల్లేశం ( ఆర్ ఎం పి), క్రిష్ణ (బ్యాంక్) తదితరులు పాల్గొని గుండె రాములు గారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం చివర్లో పాల్గొన్నవారు అందరూ ఆయనకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

# ప్రజావేదిక చేరిన మహర్షి వాల్మీకి, భారత రాజ్యాంగ నిర్మాత అంబెడ్కర్ విగ్రహాలు



**వార్తాపత్రిక ప్రతినిధి అనంతపురం :**లికళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు తన స్వంత నిధులు 50 లక్షల రూపాయలతో సర్వాంగా సుందరంగా రూపుదిద్దుకుంటున్న వాల్మీకి సర్కిల్లో ఏర్పాటు చేయబోతున్న మహర్షి వాల్మీకి కాంస్య విగ్రహం నేడు కళ్యాణదుర్గం ప్రజావేదికకోరుకుంది..మహర్షి వాల్మీకి విగ్రహంతో పాటు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ విగ్రహాలు ప్రజావేదికకు చేరుకున్నాయి..త్వరలోనే విగ్రహాలు ప్రతిష్ట కోసం ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి..

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)జిల్లా స్థాయి కార్యశాల కార్యక్రమం

**– జిల్లా బీజేపీ అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ**




**పత్తికొండ మార్చి26(వార్తాపత్రిక):-**పత్తికొండలో గోపాల్ ప్లాజా ఫంక్షన్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) జిల్లా స్థాయి కార్యశాల, జిల్లా బీజేపీ అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ కౌన్సిల్ మెంబర్ అంకల్ రెడ్డి పాల్గొన్నారు. మరియు రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి , బీజేవైయం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి గీతా మాధురి,పత్తికొండ నియోజవర్గ బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మురళి కృష్ణ , మాజీ జిల్లా అధ్యక్షులు నాగరాజు యాదవ్ ,మరియు రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ మురళి నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రాష్ట్ర నాయకులు, జిల్లా పాదాధికారులు, వివిధ మోర్చలా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పాపన్నపేటలో కన్నుల పండువగా శ్రీ వెంకటేశ్వర స్వామీ కళ్యాణం





**మెదక్ జిల్లా, పాపన్నపేట,మార్చి 26 :(వార్తాపత్రిక ప్రతినిధి) :**హమండల కేంద్రమైన పాపన ్నపేటలో గురువారం రోజు పాతూరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మహా సుదర్శన యాగం,అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామీ కల్యాణ మహోత్సవం ఆలయ పూజారి చెరువుపల్లి విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగింది.ఉదయం 08.00గం.కు గణపతి పూజ, పుణ్యాహవచనం,నవగ్రహా వాస్తు ఆరాధన,మహా సుదర్శన యాగం,అనంతరం శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామీ కళ్యాణం జరిగింది.కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామీ వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# రోళ్లపాడులో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



**వార్తాపత్రిక:టేకులపల్లి,మార్చి 26 :**మండలంలోని రోళ్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలో నిధుల కేటాయింపుతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను గురువారం ఘనంగా ప్రారంభించారు.స్థానిక సర్పంచ్ కొడెం రాఘవమ్మ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ గ్రామస్థులతో కలిసి కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.గ్రామ పంచాయతీ పరిధిలో అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం. వర్షాకాలంలో గ్రామస్థులు,పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న బురద రోడ్ల సమస్యకు ఈ సీసీ రోడ్డు నిర్మాణంతో శాశ్వత పరిష్కారం లభిస్తుంది.నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా,నిర్ణీత కాల వ్యవధిలో ఈ పనులను పూర్తి చేయిస్తాం.గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న నాయకులకు,అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు,అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్,సర్దార్,స్థానిక నాయకులు,వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖోఖో క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ చేసిన తుగ్గలి మణికంఠ




**తుగ్గలి మార్చి 25 (వార్తాపత్రిక):-**తుగ్గలి మండల కేంద్రంలోని శ్రీరామనవమి తిరుణాల సందర్భంగా ఖోఖో క్రీడలు నిర్వహించిన క్రీడాకారులకు మణికంఠ టీ షర్టు పంపిణీ చేశారు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ యువతకు సాయం చేయడమే తన ధ్యేయమని మణికంఠ అన్నారు. తుగ్గలి మండల కేంద్రంలో గురువారం ఆయన ఖోఖో క్రీడాకారులకు టీ షర్టు అందజేశారు. ఈ సందర్భంగా మణికంఠ మాట్లాడుతూ. యువతను క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ప్రోత్సహించడమే తన ఉద్దేశమని తెలిపారు. క్రీడాకారులు నిత్యం శిక్షణ పొందుతూ అంచలంచెలుగా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీల్లో రాణించి రికార్డులను నెలకొలపాలని తుగ్గలి మణికంఠ హితవు పలికారు. తుగ్గలి మండల పరిధిలోని క్రీడాకారులకు చేయూతనిస్తానని మణికంఠ భరోసా ఇచ్చారు.

# మార్కాపురం ప్రమాద ఘటన – బస్సు కండీషన్‌పై ముందే హెచ్చరించిన ప్రయాణికులు

**జగిత్యాల:** ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదం బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇప్పటి వరకు మృతుల సంఖ్యం 13కు చేరింది. సహాయక చర్యల్లో భాగంగా మృతదేహాలను వెలికితీశారు. ప్రమాదం సంభవించిన నేపథ్యంలో కీలక విషయం బహిర్గతమైంది. బస్సు కండీషన్‌పై అందులోని ప్రయాణికులు ముందుగానే ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిసింది. మరమ్మతుల చేసిన కాసేపటికే ప్రమాదం : బస్సు ఫిట్‌నెస్, కండీషన్ సరిగా లేదని డ్రైవర్ తో కొంతమంది ప్రయాణికులు చెప్పగా, బస్సు సిబ్బంది యర్రగొండపాలెం వద్ద గంటసేపు నిలిపి కొన్ని మరమ్మతులు చేశారు. అనంతరం బయల్దేరిన కొంత సమయం తర్వాత మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఈ ఘటన జరిగింది. బస్సు డ్రైవర్‌ను పోలీసులు విచారణ చేయగా, స్టీరింగ్ స్టక్ అయిందని చెప్పినట్లు తెలిసింది. సాయంత్రం బయలుదేరిన బస్సు : ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బుధవారం సాయంత్రం 5.30 గంటలకు జగిత్యాల నుంచి బయలుదేరినట్లు పోలీసులు తెలిపారు. ఏపీకి



చెందిన మనోహర్, ప్రభావతి బస్సులో బయలుదేరగా, కోరుట్ల నుంచి మరో ఆరుగురు అందులో వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. నెల్లూరుకు చెందిన హరికృష్ణ అనే ట్రావెల్స్ బస్సు ప్రతిరోజు జగిత్యాల నుంచి ప్రయాణికులను తీసుకొని వెళ్తోందని, నిర్మల్, ఆర్మూర్, కామారెడ్డి, నిజామాబాద్ తదితర ప్రాంతాల నుంచి ఇదే బస్సులో బయలుదేరుతారని స్థానికులు చెబుతున్నారు. ఏపీకి చెందిన తాపీ మేస్త్రీలు, కూలీలు వేలాది మంది జగిత్యాల జిల్లాలో ఉపాధి కోసం వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నారు. వారి కోసమే ప్రతిరోజు కోరుట్ల, జగిత్యాల నుంచి బస్సు ఏపీ రాష్ట్రానికి రాకపోకలు సాగిస్తోంది. ప్రమాద సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికు లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ బస్సు ప్రమాదంలో 28 మందికి గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. ప్రయాణికులు కనిగిరి, పామూరు, కలిగిరి, వింజ మూరు వాసులుగా గుర్తించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు నెం:ఏూ 20 ఱ 0487గా గుర్తించారు. చీమకుర్తి నుంచి కంకర్ లోడ్‌తో మార్కాపురం వైపు టిప్పర్? వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది“ప్రతి రోజు జగిత్యాల నుంచి ఏపీలోని పాముదుకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు వెళ్తాయి. రోజూ మూడు బస్సులు వస్తాయి. ధరుర్ పెట్రోల్ బంకు నుంచి రోజు సాయంత్రం బయలుదేరుతాయి. కాకపోతే ప్రైవేటు ట్రావెల్స్ వారికి ఆఫీస్ అనేది మాత్రం ఏదీ లేదు. ఈ బస్సులు జగిత్యాల, ఆర్మూర్, కోరుట్ల, మెట్‌పల్లి, నిజామాబాద్, వరంగల్ రూట్‌నుంచి వెళ్తాయి. నిర్మల్?కు ఐతే ఒక బస్సు వెళ్తుంది కావచ్చు. జగిత్యాల నుంచి ఆర్మూర్‌కు మూడు బస్సులు నడుస్తాయి. వీటికి ఆఫీస్? అనేది మాత్రం లేదు” –స్థానికుడుదిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి : మార్కాపురం బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనలో పలువురు మంది మృతి చెందడం కొందరికి తీవ్ర గాయాలపాలవడంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుం బాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బస్సు నిర్మల్ నుంచి నెల్లూరు వైపు వెళుతున్న నేపథ్యంలో బస్సు ప్రమాదంలో మృతిచెందిన వారు గాయపడిన వారి వివరాలు తెలుసుకో వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. ఏపీ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం సహాయం అందేలా చూడాలని అన్నారు.

# మొయినాబాద్ డ్రగ్స్ కేసులో కొత్త ట్విస్ట్.. డాక్టర్‌ని అదుపులోకి తీసుకున్న సిట్




**హైదరాబాద్, మార్చి 26:** మొయినాబాద్ డ్రగ్స్ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ కేసు ను విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం తాజాగా జూబ్లీహిల్స్‌కు చెందిన ప్రముఖ వైద్యు డు డాక్టర్ బాలాజీని అదుపులోకి తీసుకుంది. ఈ అరెస్టుతో డ్రగ్స్ నెట్‌వర్క్‌లో ఉన్న మరిన్ని పేర్లు వెలుగులోకి వస్తున్నాయి. ఫామ్‌హౌస్ కేంద్రంగా డ్రగ్స్ పార్టీలువిచారణలో తేన వివరాల ప్రకారం, రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌ను డ్రగ్స్ పార్టీల కోసం ఒక ‘డెన్’గా వినియోగించినట్లు సిట్ గుర్తించింది. గతంలో పట్టుబడిన రోహిత్ రెడ్డి, రితీష్ రెడ్డిలను విచారించిన సమయంలో డాక్టర్ బాలాజీ పేరు బయటకు వచ్చింది. డ్రగ్ పెడ్లర్ రాకేష్ వర్మ నుంచి డాక్టర్ బాలాజీకి వంటి ప్రమాదకరమైన డ్రగ్స్ అందినట్లు ఆధారాలు లభించాయి. నిందితుల సంఖ్య 15కు చేరికఈ కేసులో లోతైన విచారణ జరుగుతున్న కొద్దీ నిందితుల జాబితా పెరుగుతోంది. ఇప్పటివరకు 11 మందిగా ఉన్న నిందితుల సంఖ్య, తాజా అరెస్టులతో 15కు చేరింది. పెడ్లర్ రాకేష్ వర్మ, అభిషేక్, డాక్టర్ బాలాజీలతో పాటు మరో వ్యక్తిని కూడా నిందితుల జాబితాలో చేర్చారు. ముగ్గురి కోసం వేటప్రస్తుతం ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారు. వారి కోసం సిట్ బృందాలు గాలిస్తున్నాయి. డాక్టర్ బాలాజీకి డ్రగ్స్ సరఫరా చేయడమే కాకుండా, అతను ఈ పార్టీల నిర్వహణలో ఏవైనా ఇతర బాధ్యతలు చేపట్టాడా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ఉన్నత వర్గాలకు చెందిన వారు ఈ కేసులో ఇరుక్కోవడంతో నగరంలో తీవ్ర కలకలం రేగుతోంది.

# హరీశ్ రావు ఎప్పటికీ సీఎం కాలేరు: ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**హైదరాబాద్, మార్చి 26:** మాజీ మంత్రి హరీశ్ రావుపైప్రభుత్వ విప్ వేముల వీరేశం తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ. హరీశ్ రావు ఎప్పటికీ ముఖ్యమంత్రి కాలేరన్నారు. హరీశ్ రావుకు దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడై చూపించాలని సవాల్ విసిరారు. పార్టీకి అధ్యక్షుడయ్యే స్థాయి లేని హరీశ్. ముఖ్యమంత్రి గురించి మాట్లాడు తున్నారని మండిపడ్డారు. హరీశ్ చిట్‌చాట్ పేరుతో చీటింగ్ మాటలు మాట్లాడు తున్నారని వ్యాఖ్యలు చేశారు. గడీలు బద్దలు కొడతామని చెప్పి మరీ చేసి చూపించా మన్నారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గుండు సున్నా చేస్తామని రేవంత్ చెప్పారని.. చేసి చూపించారని వేముల వీరేశం తెలిపారు. అసెంబ్లీ నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఖేల్ ఖతం చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. ‘ఈ దేశం మా రేవంత్ వైపు చూస్తోంది’ అని తెలిపారు. హరీశ్ రావు అక్కసు తగ్గించుకో వాలని వేముల వీరేశం హితవు పలికారు. డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్ స్పష్టమైన అవగాహనతో ఉన్నారని ప్రభుత్వ విప్ వెల్లడించారు. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ చేస్తే తెలంగాణకు అన్యాయం తప్పదన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటనతో సీఎం రేవంత్ జాగ్రత్త పడ్డారని తెలిపారు. దీనిపై తెలంగాణ బీజేపీ నేతలు స్పందించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గాలు పెరిగితే కాంగ్రెస్ పార్టీకే లాభమన్నారు. ఏ మండలాలు ఏ నియోజకవర్గాల్లో కలిసినా తమకు వచ్చే నష్టమేమీ లేదన్నారు. రేవంత్ ఫొటో పెట్టుకుని ఎన్నికలకు వెళ్తామని.. నియోజకవర్గాలు పెరిగినా అధికారం తమదే అని ప్రభుత్వ విప్ వేముల వీరేశం ధీమా వ్యక్తం చేశారు.

# రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీలే బొంద పెడుతారు: ఎమ్మెల్యే తలసాని

**హైదరాబాద్, మార్చి 26:**
బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. బీసీల సంక్షేమానికి ప్రతి వార్షిక బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు ఖర్చు పెడతామని చెప్పి కాంగ్రెస్ నేతలు మోసం చేశారని ఆయన సోదాహరణగా వివరించారు. గురువారం హైదరాబాద్‌లో అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేశారన్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్యతో అబద్ధాలు చెప్పించి బీసీల ఓట్లు దండుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి ఏడాది బీసీ సబ్ ప్లాన్‌కు రూ.800 కోట్లు ఖర్చు



చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. రెండో ఏడాది రూ.11 వేల కోట్లు నిధులు కేటాయించి.. కేవలం రూ. 3 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే టైం వచ్చిందని చెప్పారు. రాబోయే రోజుల్లో బీసీలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతారని జోస్యం చెప్పారు. లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో జనరల్ స్థానాల్లో బీసీలు గెలిచారని.. ఇది దేనికి సంకేతమో అర్థం చేసుకోవాలని కాంగ్రెస్ నేతలకు ఆయన సూచించారు. బీసీ విద్యార్థుల కోసం పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌దేనని తలసాని శ్రీనివాస్ యాదవ్ గుర్తు చేశారు. అలాగే లింగయ్య యాదవ్‌ను రాజ్యసభకు పంపించారని తెలిపారు. చాలా మంది బీసీ నాయకులకు అత్యున్నత పదవులు ఇచ్చిన ఘనత కూడా కేసీఆర్‌కే దక్కుతుందని గుర్తు చేశారు. కుల వృత్తులను ప్రోత్సహించిన ఘనత సైతం కేసీఆర్‌దేనని తలసాని శ్రీనివాసయాదవ్ తెలిపారు. 9 షెడ్యూల్‌లో చేర్చకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో మోసం చేశారని కాంగ్రెస్ నేతలపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను బీసీలు గమనిస్తూనే ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ బొంద పెట్టడం ఖాయమని తలసాని శ్రీనివాసయాదవ్ జోస్యం చెప్పారు. గన్ పార్క్ వద్ద నిర్వహించిన నిరసనలో మాజీ మంత్రి హరీశ్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# సీతారాముల వారికి పటు వస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్

**భద్రాచలం, మార్చి 26:**
శ్రీ రాముడు నడయాడిన భద్రాచలంలో శ్రీసీతా రామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొదటి దశలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు తెలంగాణ సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మొత్తం రూ.586 కోట్లతో రామాలయంతో పాటు భద్రాచలం పట్టణాభివృద్ధిని మూడు దశల్లో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలోని మిథిలా కళ్యాణ మండపం వేదికగా స్వామివారి కళ్యాణం జరుగుతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల పరిశీలించారు.



అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. శ్రీసీతారామచంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని తెలిపారు. అందుకు శుక్రవారం భద్రాచలానికి సీఎం రేవంత్ వస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల తరపున ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నా మన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దేవాలయం అధికారులు, సిబ్బందికి మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.


# మా పొలాలను లాక్కోవద్దు.. పోలీసుల కాళ్లమీద పడ్డ రైతులు

**పరిగి :** ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో తమ పొలాలను అన్యాయంగా లాక్కోవద్దని రైతులు ఆందోళనకు దిగారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజ కవర్గంలో రైతులు ఆందోళన చేస్తున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ పేరిట పరిగి నియోజకవర్గం కాడ్లాపూర్, రాపోలు గ్రామాల్లో మొత్తం 1200 ఎకరాల భూమిని కాంగ్రెస్ సర్కారు అన్యాయంగా దోచుకుంటున్నదిఈ నేపథ్యంలో తమ పొలాలను ఇండస్ట్రియల్ పార్క్




కోసం లాక్కోవద్దంటూ పరిగి బస్టాండ్ ముందు ఇవాళ రైతులు ఆందోళన చేపట్టారు. అయితే ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఈ సందర్భంగా.. పంటలు పండే తమ భూములు లాక్కోవద్దం టూ రైతులు పోలీసుల కాళ్ల మీద పడి ప్రాధేయపడ్డారు. అయినా పోలీసులు వినిపించుకోలేదు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై దాడి చేశారు. మహిళలు అని కూడా చూడకుండా విచక్షణారహితంగా తోసేశారు. ఈ ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రేవంత్ సర్కారు తమ దందా కోసం రైతుల పొలాలను గుంజుకోజూస్తున్న రియల్ ఎస్టేట్ బ్రోకర్ అని మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వాన్ని రైతులే తరిమికొడుతారని అన్నారు.

# ఇంధన నిల్వలు ఉన్నాయి ఆందోళన వద్దు



**హైదరాబాద్, మార్చి 26:** రాష్ట్రంలో ఇంధన నిల్వలు ఉన్నాయని.. దీనిపై ఆందోళన అవసరం లేదని ప్రజలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ. బుధవారం 2,123 ట్యాంకర్స్ పెట్రోల్ సరఫరా చేశామన్నారు. అలాగే 10,799 లీటర్లు సరఫరా చేశారని వివరించారు. యావరేజ్‌గా 5,883 లీటర్ల పెట్రోల్ వినియోగం ఉంటే.. బుధవారం ఒక్క రోజే 84 శాతం అధికంగా పెట్రోల్ సరఫరా చేశారని చెప్పారు. 22,127 కిలో లీటర్ల డీజిల్ ఆయిల్ కంపెనీలు సరఫరా చేశాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ 596 అవుట్ లెట్స్ ఉన్నాయని అన్నారు. ప్రతీ బంక్‌లో పౌరసరఫర, సివిల్ సప్లై, రెవెన్యూ, పోలీస్, లీగల్ మెట్రాలజీ అధికారుల బృందం పరిశీలన చేస్తుందని తెలిపారు. బుధవారం కంటే.. గురువారం పెట్రోల్ బంకుల వద్ద రద్దీ తగ్గిందన్నారు. రాష్ట్రంలో గృహ వినియోగంలో 1,28,24,087 ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయని.. ప్రతీ రోజు 2,20,000 గ్యాస్ బుకింగ్స్ జరుగుతున్నాయని పేర్కొన్నారు. బుధవారం ఒక్క రోజే 2,19,980 సిలిండర్లు సరఫరా చేశామన్నారు. వినియోగదారులు అధికంగా బుకింగ్స్ చేయడం వల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతుందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు. అలాగే 1,03,275 పైప్ న్యాచరల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. 2,78,418 క్యూబిక్ మీటర్లు సరఫరా చేస్తున్నారని తెలిపారు.


# వైన్ షాపులకు పెట్టిన దేవుళ్ల పేర్లను తొలగించాలి.. అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే డిమాండ్

తెలంగాణ బడ్జెట్ సమావేశాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. రేవంత్ రెడ్డి సర్కార్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ సహా అనేక అంశాలపై అధికార, విపక్షాల మధ్య తీవ్ర మాటల యుద్ధం చోటు చేసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా బీజేపీ నేత, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సరికొత్త డిమాండ్ చేశారు. వైన్స్‌లకు దేవుడి పేర్లు తీసేయాలని.. అదే సమయంలో దేవుడి పేర్లు పెట్టకుండా చట్టాలు తీసుకురావాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మద్యం షాపులకు దేవుని పేర్లను తీసేయాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో ఇక నుంచి పెట్టే మద్యం షాపులకు కూడా దేవుడి పేర్లు పెట్టకుండా కొత్తగా చట్టాలు తీసుకురావాలని అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ.. రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేవుళ్ల పేర్లను



మద్యం దుకాణాలకు పెట్టి.. హిందూ మతాన్ని తీవ్రంగా అవమానిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మద్యం దుకాణాలకు దేవుళ్ల పేర్లు పెట్టే వ్యవహారంపై తెలంగాణ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఇక నుంచి వైన్స్‌లకు లైసెన్సులు ఇచ్చే సమయంలోనే వాటికి దేవుళ్ల పేర్లను పెట్టకుండా చర్యలు చేపట్టాలని బీజేపీ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా డిమాండ్ చేశారు. మరోవైపు.. తెలంగాణ వ్యాప్తంగా వేల సంఖ్యలో మద్యం దుకాణాలు ఉండగా.. వాటిలో చాలా వైన్ షాపులకు దేవుడి పేర్లే ఉండటం గమనార్హం. సాధారణంగా దుర్గ వైన్స్, కనక దుర్గ వైన్స్, బాలాజీ వైన్స్, శ్రీ వేంకటేశ్వర వైన్స్, రేణుక ఎల్లమ్మ వైన్స్, మైసమ్మ తల్లి వైన్స్ అంటూ అనేక రకాల హిందూ దేవతల పేర్లను మద్యం దుకాణాలకు పెట్టుకుని నడిపిస్తున్నారు. అయితే మద్యం దుకాణాలకు హిందూ దేవుళ్ల పేర్లను పెట్టుకుంటే.. బాగా గిరాకీ వస్తుందని వారు భావిస్తూ ఉంటారు. ఇక.. బుధవారం రోజున ఇప్ప సారా అంశం తెలంగాణ అసెంబ్లీని కుదిపేసింది. ఇప్ప సారా వినియోగం, దాని వల్ల కలిగే ప్రయోజనాలను కాంగ్రెస్ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సభలో ప్రస్తావించారు. రాష్ట్రంలో ఇప్ప సారా కోసం ప్రత్యేక కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయాలని కోరారు. అయితే దీనిపై స్పందించిన బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి.. ఇప్ప సారా పథకానికి ఇందిరమ్మ పేరు పెట్టొద్దంటూ చేసిన వ్యాఖ్యలు సభలో తీవ్ర దుమారం రేపాయి. ఇందిరా గాంధీని అవమానించేలా రాకేష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని.. వెంటనే వాటిని వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలంటూ మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్‌లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాకేష్ రెడ్డి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

# ప్రయాణికుల సజీవ దహనం.. స్పందించిన డిప్యూటీ సీఎం, మంత్రులు




**అమరావతి, మార్చి 26:** మార్కాపురం సమీపంలో రాయవరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది ప్రయాణికులు సజీవ దహనమైన ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తోపాటు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రగాఢ సానుభూతి: పవన్ కల్యాణ్ మార్కాపురం జిల్లా రాయవరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 13 మంది సజీవ దహనం అయ్యారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ప్రమాదానికి గల కారణాలను జిల్లా అధికార యంత్రాంగం నుంచి వివరాలు తీసుకున్నానని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా పవన్ కల్యాణ్ తెలిపారు.అత్యంత విషాదకరం: హోం మంత్రి అనిత టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం అత్యంత విషాదకరమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ దుర్ఘటనలో పలువురు సజీవదహనం కావడంపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తక్షణమే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఉన్నతాధికారులను మంత్రి అదేశించారు.ఈ ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందగానే.. హుటాహుటిన విజయవాడ నుంచి రాయవరానికి హోం మంత్రి అనిత బయలుదేరారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని బాధిత కుటుంబాలకు ఈ సందర్భంగా మంత్రి అనిత భరోసా ఇచ్చారు. ఈ ప్రమాద ఘటన కారణంగా చేపట్టిన సహాయక చర్యలను మంత్రి అనిత ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు.ఆ వార్తలు కలచివేస్తున్నాయి: మంత్రి రాంప్రసాద్ఈ ప్రమాదంలో పలువురు సజీవదహనం కావడం చాలా బాధాకరమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిండు ప్రాణాలు కోల్పోవడం చాలా విషాదకరమన్నారు. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించారు. ప్రమాదంపై పూర్తి వివరాలు సేకరించాలని వారికి సూచించారు. మృతుల సంఖ్య పెరగ వచ్చుంటూ వస్తున్న వార్తలు తనను కలచివేస్తున్నాయని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.డ్రైవర్లు ప్రయాణాల్లో నిబంధనలు పాటించాలి: మంత్రి సవితరాయవరం వద్ద ప్రమాద ఘటనలో మృతుల ఆత్మలకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. 13 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడంపై విచారం వ్యక్తం చేశారు. బాధిత కటుంబాలకు అండగా ఉంటామన్నారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు సేకరించి.. వాటిని వారి బంధువులకు తెలియపర్చాలని మార్కాపురం జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆదేశించినట్లు తెలిపారు. ప్రయాణాల్లో నిబంధనలు పాటించాలని డ్రైవర్లకు సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలంటూ బస్సు డ్రైవర్లకు స్పష్టం చేశారు. బస్సుల్లో ప్రయాణికులను జాగ్రత్తగానలు పాటించాలని డ్రైవర్లకు సూచించారు. గమ్యస్థానాలకు చేర్చేలా చూడాలని వారిని మంత్రి సవిత కోరారు.బాధితులకు సాయ చర్యలు ముమ్మరం చేయాలి: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిసజీవ దహనం ఘటన తీవ్ర ఆవేదనకు గురి చేసిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని జిల్లా అధికారులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. ఘటనాస్థలిలో బాధితులకు సహాయ చర్యలు ముమ్మరం చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం అండగా ఉంటుంది: గొట్టిపాటి రవికుమార్ఈ ప్రమాద ఘటనపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే అధికారులు, స్థానిక ఎమ్మెల్యేతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను మంత్రి గొట్టిపాటికి అధికారులు వివరించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బస్సులో ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన తన సానుభూతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని మంత్రి గొట్టిపాటి తెలిపారు.అత్యంత విషాదకరం: మంత్రి ఆనంటిప్పర్‌ను ఢీకొట్టడంతో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం అత్యంత విషాదకరమని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో పలువురు సజీవదహనం కావడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తక్షణమే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను అదేశించారు. ఈ ప్రమాదానికి గల కారణాలను పూర్తిగా పరిశీలించి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

# బాధ్యులైన వారిపై కఠిన చర్యలు



**మార్కాపురం, మార్చి 26:** ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన బస్సు ప్రమాద ఘటన బాధాకరమని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డ అన్నారు. ఈరోజు ఉదయం బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రమాదంలో 13 మంది మరణించారని. మృతుల కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మంత్రి వెల్లడించారు. కర్నూలు ఘటన జరిగిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని.. ట్రావెల్స్ బస్సుల తనిఖీలు నిర్వహిస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.బస్సు ప్రమాదంపై మంత్రి సుభాష్ దిగ్భ్రాంతి మార్కాపురంలో జరిగిన బస్సు ప్రమాదంపై మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఘటనాస్థలిలో బాధితులకు అన్ని రకాల సహాయ చర్యలు అందించాలన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనలు చేశారు.

# మార్కాపురం బస్సు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వైఎస్ జగన్



**అమరావతి :** మార్కాపురం ఘటనపై మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో పలువురు మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిటమైన చర్యలు తీసుకోవాలన్నారు. కాగా, ఏపీలోని మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ నుంచి పామూరు వెళున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో భయంతో పది మంది ప్రయాణికులు దిగిపోగా ఘటనలో మరో పది మంది సజీవదహనమయ్యారు. 26 మంది గాయపడ్డారు. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. పమాద సమయంలో బస్సులో మొత్తం 40 మంది ప్రయాణికులు ఉన్నారు.

# ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలపై ఏపీ స్పీకర్ క్లారిటీ



**అమరావతి, మార్చి 26:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక అడుగు పడిందని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. రాజధాని అమరావతి చట్టబద్ధత కోసమే అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. గురువారం వెలగపూడిలోని సచివాలయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. మార్చి 28వ తేదీ ఉదయం 11 గంటలకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరుగనుందని చెప్పారు. అమరావతిని రాజధానిగా గుర్తించాలనే అంశంపై ఇప్పటి వరకు చట్టపరమైన స్పష్టత లేదని పేర్కొన్నారు.ఈ లోటును భర్తీ చేసేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. విజయవాడ - అమరావతి ప్రాంతమే రాష్ట్ర రాజధానిగా ఉండాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి.. ఆ వెంటనే కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని స్పీకర్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా అమరావతిని రాజధానిగా ఆమోదించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ఈ బిల్లు పార్లమెంట్‌లో పాస్ కావాల్సి ఉందన్నారు. ఏప్రిల్ 4 వరకు పార్లమెంట్ సమావేశాలు జరగనున్నాయని.. ఈ నేపథ్యంలో ఏపీ అసెంబ్లీ చేసే ఈ తీర్మానాన్ని వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టం చేయించేలా నిర్ణయం తీసుకుంటారని స్పీకర్ తెలిపారు. ఈ చట్టం పూర్తి అయితే రాజధాని విషయంలో కొందరు చేస్తున్న విమర్శలకు శాశ్వతంగా తెరపడుతుందన్నారు. గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఉత్తర్వుల మేరకు వెలగపూడిలోని అసెంబ్లీ హాల్‌లో ఈ ఆరో సెషన్ జరుగు తుందని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వివరించారు.

# ఏపీలో 10 లక్షల పీఎన్‌జీ కనెక్షన్‌లే లక్ష్యం



**అమరావతి, మార్చి 26:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షత ఏపీ కేబినెట్ సమవేశం జరిగింది. ఈ సందర్భంగా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాకు వివరించారు. ఎల్పీజీ సిలెండర్‌లకు సంబంధించి ఏపీ క్యాబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎల్పీజీ సిలెండర్‌లు వాడుతున్న వారు గుంటూరు, నెల్లూరు, కాకినాడ, విశాఖ వంటి నగరాల్లో పైప్డ్ గ్యాస్‌ను వాడేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. పీఎన్‌జీ ద్వారా గ్యాస్ నిరంతరం సరఫరా అవుతుందన్నారు. అపార్టమెంట్స్, ఇండస్ట్రీయల్ యూనిట్‌లు ఈ స్కీమ్‌ను వాడుకుంటే కేంద్రం ఇన్సెంటివ్‌లు కూడా వస్తాయని వెల్లడించారు.ప్రధాన దేవాలయాల్లో పీఎన్‌జీ ఫెసిలిటీ తీసుకోవాలని ఆదేశించామని మంత్రి తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఆంధ్రప్రదేశ్‌కు ఈ విషయంలో ఎక్కువ సౌలభ్యం ఉందని అన్నారు. జీఎస్టీని 5 శాతం నుంచి 25 శాతానికి పెంచడం వల్ల లబ్ధిదారులు ముందుకు రాలేదని చెప్పారు. దీపం సబ్సిడీ పథకాన్ని పీఎన్జీ సబ్ స్క్రైబర్స్‌కు కూడా వర్తించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. దీపం పథకంలో నాలుగు నెలలకు ఒకసారి ఫ్రీ సిలెండర్ ఇస్తున్నామని.. పీఎన్‌జీలో రెండు నెలలకు ఒకసారి ఆ పేమెంట్‌ను షేర్ చేస్తామన్నారు. రూ.2,400 డీబీటీ సొమ్మును మూడు సిలెండర్లకు సమానంగా పైప్డ్ గ్యాస్ పైప్‌లైన్‌కు మారేవారికి బదిలీ చేస్తామన్నారు. 24 గంటల్లోనే పైప్ లైన్లు వేసుకోవడానికి అనుమతులు అందిస్తామని లేదా ఆటోమెటిక్‌గా అనుమతులు వచ్చేస్తాయని మంత్రి తెలిపారు. పీఎన్‌జీకి 10 లక్షల కొత్తకనెక్షన్‌లు ఇచ్చేలా టార్గెట్ పెట్టుకున్నామ న్నారు. నెలరోజుల్లో లక్షమందికి అందించేలా చర్యలు తీసకుంటామని చెప్పారు. సోషల్ మీడియా భయాందోళనలు సృష్టిస్తోందని.. ఏపీలో ఎక్కడా పెట్రోల్, గ్యాస్, డీజిల్ విషయ ంలో కొరత లేదని స్పష్టం చేశారు. ప్రతిరోజు 2 లక్షల 70 వేల మందికి గ్యాస్ సిలెండర్‌లు అందిస్తున్నామన్నారు. కేంద్రం ఇచ్చిన ప్రోత్సాహంతో ఇండక్షన్ స్టవ్‌లు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేస్తున్నామని, ఆ ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. దేశంలోనే మొదటి సారి ఏపీ ప్రభుత్వం ఈ విధానాన్ని పాలసీగా తీసుకుని అమలు చేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.రాజధాని అమరావతిపై. .రాజధాని అమరావతి అంశంపై కూడా ఏపీ కేబినెట్‌లో చర్చ జరిగింది. 2014లో గుంటూరు-విజయవాడ మధ్య రాజధాని ఏర్పాటు చేస్తామని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు. ఈసారి సీఆర్‌డీఏ పరిధిలో అమరావతిని రాజధానిగా పేర్కొని తీర్మానం చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఈ నెల 28న అసెంబ్లీలో అమరావతి రాజధాని అంశంపై తీర్మానం చేసి పంపుతామని ప్రకటించారు. రాజధాని చరిత్రను ప్రజలకు తెలియజేయాలని సీఎం స్పష్టం చేశారు. కర్నూలు నుంచి హైదరాబాద్‌కు మారిన రాజధాని మళ్లీ అమరావతికి వచ్చిందని వివరించారు. 2014లో జగన్‌మోహన్ రెడ్డి కూడా గుంటూరు - విజయవాడ మధ్యే రాజధాని అని సమర్థించారని, అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులు అని మార్చారన్నారు. ఆ సమయంలో శాసనమండలి ఛైర్మన్ షరీఫ్‌పై దాడి చేసినంత పని చేశారని విమర్శించారు.అమరావతి రాజధాని అని తీర్మానం చేసి పంపాలని పీఎంఓ చెప్పిందని సీఎం తెలిపారు. శనివారం(మార్చి 28) అసెంబ్లీలో తీర్మానం చేసి అదే రోజు సాయంత్రానికి పంపుతామని తెలిపారు. ఏప్రిల్ 1న జరిగే కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ తీర్మానం ఆమోదం పొందుతుందని పీఎంఓ తెలిపిందని సీఎం వెల్లడించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే సవరణ బిల్లు ప్రవేశపెట్టనున్నారని సీఎం చెప్పారు. హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం రాజధానికి అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పుడు రైతులు ధర్మాసనం సభ్యులకు పూలు చల్లి వీడ్కోలు పలికారని సీఎం గుర్తుచేశారు. డీలిమిటేషన్ వల్ల అసెంబ్లీ సీట్లు 50 శాతం పెరుగుతాయని, దీని ద్వారా 50 శాతం మందికి అవకాశాలు వస్తాయని వివరించారు. రాజకీయ పార్టీలకు ఇది మంచి అవకాశమని చంద్రబాబు అన్నారు. మార్చి 28న ఉదయం 11 గంటల నుంచి అసెంబ్లీ సమావేశాల్లో నాలుగు గంటల పాటు చర్చ నిర్వహించాలని నిర్ణయించినట్లు సీఎం తెలిపారు.విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీలో నష్టాలను తగ్గించేందుకు ఏపీ కేబినెట్‌లో సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. సూర్యాఘర్ పథకం కింద ఏప్రిల్ 5 నుంచి 14 వరకు ప్రతి నియోజకవర్గంలో 2,000 రూఫ్‌టాప్ కనెక్షన్లు ఇవ్వాలని సూచించారు. 33/11 కెవి సబ్‌స్టేషన్ల వద్ద బ్యాటరీ స్టోరేజ్ ఎనర్జీ సిస్టమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండేళ్లలో ఒక్క పైసా కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

# ఏపీ కేబినెట్ భేటీ.. రాజధాని అమరావతికి చట్టబద్ధత, పునర్విభజన చట్ట సవరణకు తీర్మానం



**అమరావతి :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం సమావేశమైన ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కి చట్టబద్ధత కల్పిస్తూ.. ఏపీ మంత్రివర్గం చారిత్రత్మకమైన తీర్మానం చేసింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్-5ని సవరించాలని కేబినెట్ తీర్మానించింది. ఇక కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని చంద్రబాబు సర్కార్ భావిస్తోంది. సీఆర్డీఏ పరిధిలోని అమరావతి పేరును కొత్త రాజధానిగా చేర్చాలని ప్రతిపాదనలు చేసింది. దీనికి సంబంధించి తాజాగా నిర్వహించిన కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈనెల 28వ తేదీన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 4 గంటల పాటు రాజధాని అమరావతిపై చర్చను నిర్వహించి. తీర్మానించాలని నిర్ణయం తీసుకుం ది. ఆ తర్వాత ఆ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వాని కి పంపించనున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న వేళ.. ఈ సమావేశాల్లోనే రాజధాని అమరావతిగా ఆమోదం కల్పించే అవకాశాలు ఉన్నాయి. ఈ సందర్భంగా రాజధాని అమరావతి చరిత్రను.. రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని మంత్రులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.అదే సమయంలో గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నీరుకొండ గ్రామంలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ.. 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణం చేసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం అనుమతులు కల్పించింది. ఈ క్రమంలోనే ఏపీ కేబినెట్ మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టులను ఏర్పాటు చేసేందుకు ఆమోదం ఇచ్చింది. ప్రాధాన్య క్రమంలో వడ్డెర సంఘాలకు ఖనిజాల లీజుల కేటాయింపులకు ఆమోదం కల్పించారు. ఖనిజాలకు సంబంధించిన లీజుల కేటాయింపులో ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించే నిర్ణయానికిగ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.చిత్తూరు జిల్లా కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ వంటి పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి.. ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీని మాఫీ చేయాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖలో వివిధ ప్రాజెక్టుల ఆధునికీకరణ.. మరమ్మతులకు ఏపీ కేబినెట్ పరిపాలన అనుమతులను మంజూరు చేసింది. రాష్ట్రంలో పలు సంస్థలకు భూమి కేటాయింపులకు సంబంధించి.. రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.ఆంధ్రప్రదేశ్ విద్యుత్ వ్యవస్థపై కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు.ఎప్పటికప్పుడు సంస్కరణలను తీసుకొచ్చి విద్యుత్ శాఖ ముందుకెళ్లాలని సూచించారు.

# తిరుమల ఘాట్‌లో 'న్యూటన్' బస్సు పనితీరు పరిశీలన



**తిరుమల:** తిరుమల కొండను కాలుష్య రహితంగా మార్చేందుకు తిరుపతి నుంచి డీజిల్ బస్సుల స్థానంలో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులను నడిపేలా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే 64 బస్సులను కనుమదారుల్లో నడుపుతు న్నారు. తిరుమలలోనూ భక్తులకు ఉచిత రవాణా కోసం మరో 12 ఎలక్ట్రిక్ బస్సులు (ధర్మరథాలు) అందుబాటులో ఉన్నాయి. 34 ఈవీ కార్లను అధికారులు వినియోగిస్తున్నారు. తిరుమల-తిరుపతి మధ్య పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులనే నడపాలనే సీఎం చంద్రబాబు(జ) లక్ష్యం మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జిల్లాకు 350 బస్సులను విడతల వారీగా ఇచ్చేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చాయి. తొలి విడతలో 50 బస్సులను మంగళం డిపోకు కేటాయించారు. క్రమంలో తిరుమలకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని అనేక ఆటోమొబైల్ సంస్థలు తమ ఈవీ బస్సులను తిరుమల-తిరుపతి మధ్య నడిపేందుకు పోటీ పడుతున్నాయి. టెండర్ల నిబంధనల మేరకు ఇటీవల కొన్ని సంస్థలు ముందుకు రాగా వాటి టెస్ట్ రైడ్‌లు మొదలయ్యాయి. తాజాగా, 'న్యూటన్' ఆటో సంస్థకు చెందిన ఈవీ బస్సుల పనితీరును ఆర్టీసీ అధికారులు పరిశీలిస్తున్నారు. డీపీటీవో జగదీష్ ఆధ్వర్యంలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ బాలాజీ బృందం న్యూటన్ బస్సు టెస్ట్‌రైడ్ చేస్తున్నారు. ఇప్పటికే తిరుపతి-కాణిపాకం మధ్య టెస్టులను పూర్తిచేసిన వీరి బృందం రెండు రోజుల నుంచి తిరుమల-తిరుపతి ఘాట్‌రోడ్లలో బస్సును తిప్పుతూ పరిశీలన చేస్తున్నారు. ఫ్రంట్‌డోర్‌తో పాటు మిడిల్ డోర్ సదుపాయం కలిగిన ఈ బస్సు తొలిమూడురోజుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మలుపుల్లో సైతం సులువుగా ప్రయాణించడాన్ని గుర్తించారు.

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111